సంపుటం 11 సంచిక 267

స్థాపితము 1925 రిజిష్టరు నం H 45

గోలకొండపత్రిక

హైద్రాబాద్ 7-10-1958 మంగళ వారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు

7 నయాపైసలు

100935

కుట్టుమిషన్ల ఎగుమతి వల్ల విదేశీ మారకద్రవ్యలబ్ధి

న్యూఢిల్లీ, అక్టో 6: కుట్టుమిషన్ల ఎగుమతుల వల్ల భారత దేశానికి యీఏడాది మొదటి ఆరునెలలలోనూ 3.78లక్షల రూపాయల విలువైన విదేశ మారకద్రవ్యం లభించింది. 1957వ సంవత్సరంలో 5.51 లక్షల రూపాయల వరకూ లభించింది. నిరుడు భారత దేశంనుంచి 4465 కుట్టుమిషన్లు ఎగుమతి కాగా, యీఏడాది ప్రథమార్థంలో 3456 కుట్టుమిషన్లు ఎగుమతి అయ్యాయి. 1953లో 4.66 లక్షల రూపాయల విలువైన కుట్టుమిషన్లు ఎగుమతి అయ్యాయి. కుట్టుమిషన్లను తయారు చేసేందుకు దేశంలో ఏడు పెద్దసంస్థలూ, 86 చిన్నతరహా ఉత్పత్తి కేంద్రాలూ వున్నాయి

భారత సేవక సమాజ జన సహయోగ క్షేత్రాలు

న్యూఢిల్లీ, అక్టో 6: దేశంలోని కొన్ని నిర్ణీత ప్రాంతాలలో వంద గ్రామాలకొకటిచొప్పున అంచెల వారీగా 25 "జన సహయోగ క్షేత్రాలను నెలకొల్పడానికి నిలుగా భారత సేవక సమాజం రూపొందించిన ఒక పథకాన్ని ఇండియా ప్రభుత్వం మంజూరు చేసింది. సమాజము, ఆ ప్రాంతంలో పనిచేసే స్వచ్ఛంద సేవకుల పంచాయతీలకు విస్తరణ ఏజెన్సీలకు అనుబంధంగా పనిచేస్తూ, ఆయా అభివృద్ధి పథకాల నిర్వహణలో ప్రజలు సహకరించేటట్టు చూస్తుంది. ఒక బ్లాకులో తన కార్యకలాపాలను నిర్వహించే నిమిత్తం సమాజానికి ఏడాదికి 5000 రూపాయల వరకు విరాళం మంజూరు చేయబడుతుంది. ఈ పథకాన్ని రాష్ట్రప్రభుత్వాల సన్నిహిత సహకారంతో నిర్వహిస్తారు.

వాణిజ్యసౌకర్యాలకై రాష్ట్రంలో జలమార్గాలఅభివృద్ధిఆవశ్యకత

నౌకానిర్మాణపరిశ్రమలో ప్రయివేటుపెట్టుబడిదారులు ముందంజ వేయాలని శ్రీపాటిల్

హైద్రాబాద్ - విజయవాడ - వైజాగ్ విమాన సర్వీసుకోసం కేంద్రమంత్రికి అభ్యర్థన

హైద్రాబాద్, అక్టో 6

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాణిజ్య వ్యాపారాలకు సౌకర్యప్రదముగా జలమార్గాలను అభివృద్ధి పరచాలనీ, విశాఖపట్నంనుండి నెల్లూరువరకూగల ఓడరేవులను వినియోగ యోగ్యం కావి చడమే కాకుండా గోదావరి, కృష్ణానదుల్ని స్టీమర్ల ప్రయాణానికి అనుకూలంగా కావించాలనీ నేడిక్కడికివచ్చిన కేంద్రరవాణా కమ్యూనికేషన్ లమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ కు నివేదించబడింది.

శ్రీ పాటిల్ కూడా నౌకానిర్మాణ పరిశ్రమ మరోపాతికేండ్లవరకూ కచ్చితమయిన లాభదాయకమయిన పరిశ్రమగా ఉండగలదనీ ప్రభుత్వం ఆపరిశ్రమను జాతీయంచేయబోదనీ కాగా ప్రయివేటు పెట్టుబడిదారులు ఈ రంగంలో ముందంజ వేయవలసిందనీ కోరారు.

అధికమౌతున్న ప్రయాణావసరాలకు తగురీతిని అనువుగా ఆర్థికవృద్ధి చెందక రైల్వేలలో రద్దీ అత్యధికమవుతున్న మనదేశంలో- ముఖ్యంగా కమ్యూనికేషన్ల సౌకర్యాలు కొరతగాఉన్న మనరాష్ట్రంలో- జలమార్గాలను వినియోగపరచడం అవసరమని కూడా భావించబడుతున్నది.

ఈ సాయంత్రం రాష్ట్రఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యాన కేంద్ర మంత్రి శ్రీపాటిల్ గౌరవార్థంరిట్జుహోటల్ అల్పాహారవిందు జరిగింది. ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ లక్ష్మీనరుసు శ్రీ పాటిల్ కు ఒక వినతిపత్రం సమర్పించారు.

జలమార్గాల అభివృద్ధి అవకాశాల పరిశీలనకై ఆంధ్ర ప్రదేశ్, మైసూరు, మద్రాసు, కేరళ రాష్ట్రాలకు గానూ ప్రాంతీయ బోర్డుల్ని ఏర్పాటు చేయాల్సిందిగా శ్రీ లక్ష్మీనరుసు సూచించారు.

హైద్రాబాద్- విజయవాడ-వైజాగ్-లను కలుపుతూ ఒక కొద్దిపాటి విమానసర్వీసును ప్రారంభించాల్సిందిగా కూడా ఆయన అభ్యర్థించారు. రాత్రి విమానాలు హైద్రాబాద్‌లో ఆగే ఏర్పాటు కూడా అవసరమని శ్రీ లక్ష్మీనరుసు పేర్కొన్నారు- హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలన్నింటినీ తీర్చగల స్తోమతకల నవీన తంతితపాలా కార్యాలయాలు, టెలిఫోను సర్వీసుల అవశ్యకతను కూడా ఆయన ప్రస్తావించారు.

ఫెర్టిలైజర్ ప్లాంటు, ఇనుము-ఉక్కుప్లాంటుల్ని ఆంధ్ర ప్రదేశ్‌లో స్థాపించవలసిందిగా శ్రీ లక్ష్మీనరుసు కేంద్రమంత్రిని అభ్యర్థించారు.

కేంద్రమంత్రి శ్రీ పాటిల్ తన ప్రసంగంలో నౌకానిర్మాణ పరిశ్రమలో పెట్టుబడులకై ప్రయివేటు పెట్టుబడిదారులను ఆహ్వానించారు. పరుకుల రవాణా పరిశ్రమ జాతీయం చేయబడదని ఆయన యీ సందర్భంగా హామీ యిచ్చారు

నిమెంటుమీద లభించిన ఎక్సయిజు సుంకం జాతీయ 10 కోట్ల రూపాయలు గాలివాటున తన శాఖకు చేరి వాయనీ వాటిని దేశంలో కమ్యూనికేషన్ల అభివృద్ధికి వినియోగిస్తున్నామనీ శ్రీ పాటిల్ తెలిపారు. ఇందులో 5 కోట్లు వ్యయపరిచి కలకత్తానుండి దుర్గాపూర్ కు జాతీయ అత్యవసర రహదారిని నిర్మిస్తున్నారు ఈ దారి పూర్తిగా వ్యాపార రంగంలోని మోటారు శకటాల వినియోగానికే కేటాయిస్తారట. మిగిలిన ఐదు కోట్లను ఇటువంటి అత్యవసర రహదార్లనిర్మాణానికే ఉత్తరాది, దక్షిణాది ప్రాంతాలకు సమానంగా పంచుతారని శ్రీ పాటిల్ చెప్పారు.

తన మాతృప్రాంతమైన మహారాష్ట్రంలో జన్మించినవైనా కృష్ణా గోదావరినదులు ఆంధ్ర ప్రదేశ్ కు ఎంతో లాభకారిగా ఉన్నాయనీ వాటిని పూర్తిగా వినియోగించుకొని అధికోత్పత్తిని సాధించాలనీ ఆహార వ్యయం సమృద్ధి లేనిదే మన ప్రణాళిక ప్రగతి సుస్థిరం కాజాలదనీ శ్రీ పాటిల్ పేర్కొన్నారు

నౌకానిర్మాణ పరిశ్రమలోప్రయివేటు పెట్టుబడిదారులకు వీలైనంతగా ప్రభుత్వం సాయపడగలదని కూడా శ్రీ పాటిల్ ప్రకటించారు.

పంచవర్ష ప్రణాళికను తయారు చేయడంలో కొంత అత్యాశ కనిపిస్తున్నప్పటికీ 50 సంవత్సరాల్లో సాధించే ప్రగతిని 10-15 సంవత్సరాల్లో సాధించదలుస్తూ ప్రణాళిక తయారైందని ఆయన అన్నారు.

అంధ్ర-తెలంగాణ పోస్టల్ సర్కిళ్ల లీనీకరణ

ఈ సాయంత్రం శ్రీ సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన అలిడ్ పోస్టాఫీసు ఆవరణలో జరిగిన తంతితపాలాశాఖోద్యోగుల సభలో మాట్లాడుతూ శ్రీ పాటిల్ త్వరలోనే ఆంధ్ర-తెలంగాణ పోస్టల్ సర్కిళ్ల లీనీకరణ జరుగగలదన్నారు. ఈ ఉద్యోగులకై ఇండ్ల నిర్మాణంకోసం జాతీయస్థాయిలో ఒక గృహనిర్మాణ సహకారసంఘంఏర్పాటు కాగలదని కూడా ఆయన తెలిపారు.

ఉద్యోగుల కోర్కెల్ని సాధ్యమైనంతవరకూ తీర్చడానికే ప్రభుత్వం ప్రయత్నిస్తుందంటూ శ్రీ పాటిల్ ప్రస్తుత దేశపరిస్థితుల్లో ప్రభుత్వమైనా ఎంతవరకూ కృషిచేయగలదని ఉద్యోగులుకూడా ఆలోచించాలని కోరారు.

ప్రభుత్వోద్యోగుల్లో 3 న్నరలక్షల మందివరకూ తంతితపాలోద్యోగులున్నారు. కేంద్రప్రభుత్వానికిచెందిన 50 లక్షలమంది ఉద్యోగుల స్థితిగతుల్ని పరిశీలించాలి కనుక పేకమిషన్ నివేదిక ఆలస్యమౌతున్నదని ఆయనచెప్పారు. కొత్త పేస్కేళ్లఏర్పాటులో ధరల పరిస్థితిపట్ల ప్రాతిపదికగా ఉండగలదని ఆయన అన్నారు.

ఆర్థిక సమస్యల్ని రాజకీయాలతో కలపవలదనీ విశ్వాసపాత్రంగా పని చేయవలసిందనీ ఆయన ఉద్యోగులనుద్బోధించారు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఎన్నిక ధ్రువీకరణ

శ్రీ బి. కృష్ణయ్య పిటిషన్‌ను త్రోసివేస్తూ హైకోర్టు తీర్పు

హైద్రాబాదు, అక్టో 6

రాష్ట్ర శాసనసభకు ఖమ్మం (జనరల్) నియోజకవర్గంనుండి ఎన్నుకోబడిన శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (కాంగ్రెసు) ఎన్నిక చెల్లనేరదని శ్రీ బి కృష్ణయ్య (పి. డి. ఎఫ్.) పెట్టుకొన్న ఎన్నికల పిటిషన్‌ను త్రోసివేస్తూ న్యాయమూర్తులు శ్రీ పి. సత్యనారాయణరాజు, నాంపల్లి కుమారయ్యగారలతో కూడిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజనల్ బెంచి తీర్పు యిచ్చింది.

మెట్టుగూడ పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైనదనీ, ఫలితంగా అంతసేపూ వేచి ఉండలేక 100 మంది వరకూ ఓటర్లు వెళ్ళిపోయారనీ పిటిషనర్ పేర్కొన్నాడు సాయింత్రం 5 గంటలకు గుర్తింపు చిట్లనివ్వడం రద్దుచేసేటప్పటికి మరో 200 మంది ఓటర్లు పోలింగ్ స్టేషన్‌వద్ద ఓటుచేయకుండా మిగిలిపోయారు. శ్రీమతి లక్ష్మీకాంతమ్మకూ, ఆమెతో పోటీచేసి ఓడిపోయిన పిటిషనర్ శ్రీ కృష్ణయ్యకు వచ్చిన ఓట్ల సంఖ్యలో కేవలం 109 మాత్రమే- కేవలం యీ సంఘటనలే ఎన్నికల ఫలితంపై ప్రభావాన్ని వేసినవని భావించలేమని న్యాయమూర్తులు పేర్కొన్నారు

ఎన్నికల ట్రిబ్యునల్ శ్రీ కృష్ణయ్య పిటిషన్‌ను త్రోసివేసింది. ట్రిబ్యునల్ తీర్పుకు వ్యతిరేకంగా ఆయన హైకోర్టుకు అపీలుచేశారు.

(ఎ. ఎస్. ఎస్.)

గ్రామరాజ్య సభలు

విజయవాడ, అక్టో 6

శ్రీ గోపరాజు రామచంద్రరావు (పటమట) ఇట్లు ప్రకటిస్తున్నారు:

నవంబరు 1,2 తేదీలందు (శని.ఆది) పటమట గ్రామంలోని బాపూజీమందిరంలో గ్రామరాజ్యకార్యకర్తలసభలు జరుగుతాయి అఖిలభారతసర్వసేవా సంఘంకార్యదర్శి శ్రీ అన్నాసాహెబ్ సహస్రబుద్ధేచర్యలలో పాల్గొంటారు. ప్రతినిధి రుసుము 2 రూపాయలు. ఆహారసమస్య, రాజకీయపార్టీలవైఖరి గ్రామరాజ్య రూపం, సత్యాగ్రహ విధానం గురించి విపులంగా పరిశీలించి ఒక కార్యక్రమాన్ని రూపొందించుటే ఈసమావేశం ముఖ్యోద్దేశం.

క్విమోయ్‌పై కాల్పులు వారంరోజుల పాటు విరమణ

శాంతి చర్చల అవకాశాన్ని గూర్చి ఆశిస్తూ మానవతా దృష్టితో నవచైనా చర్య

తైపే, అక్టో 6

నేటినుండివారంరోజులపాటు క్విమోయ్, మట్సూ దీవులపై శతఘ్ని కాల్పులను మానవతా దృష్టితో కమ్యూనిస్టుచైనా నిలిపివేసింది.

గతరాత్రి కమ్యూనిస్టుచైనా రక్షణ మంత్రి పెంగ్ ఒకప్రకటనచేస్తూ వారంరోజులపాటు మానవతాదృష్ట్యా తమ కాల్పులను విరమిస్తామనీ ఇది అవకాశంగా క్యుమింగ్‌టాంగ్ ప్రతినిధులతో శాంతి సమాలోచనలను తాము ఆశిస్తున్నామనీ అన్నాడు. అమెరికా సహాయంలేకుండా క్విమోయ్-మట్సూలకు జాతీయచైనా సప్లయిలుపంపితే తాము ఈ వారం రోజులూ ఆటంకపరచబోమని కూడా ఆతడన్నాడు. మానవతాదృష్టితో తాము అంగీకారానికి వచ్చామేకాని మరో 30 సంవత్సరాలపాటుగా యుద్ధం కొనసాగినా ఫర్వాలేదని పెంగ్ పేర్కొన్నాడు. అమెరికా చైనాల మధ్య యుద్ధమే పొసగలేదు కనుక అమెరికాసూచించినట్లు యుద్ధ విరమణ ప్రతిపాదనకు అవకాశమే లేదని పెంగ్ అన్నాడు.

ఈ ప్రకటన క్యుమింగ్ టాంగ్, అమెరికన్ వర్గాలలో రకరకాలభావనలకు దారితీసింది. చాంగ్‌కైషేక్ ఈ ప్రకటనను రాజకీయపుఎత్తుగా భావించాడు. ఈ భావంతోనే శాంతి సమాలోచనలకై నవచైనా కావించిన విజ్ఞప్తిని క్యుమింగ్‌టాంగ్ ప్రభుత్వం నిర్లక్ష్య పరచదలచినట్లు తెలుస్తున్నది. వాషింగ్టన్ వర్గాలు యేమీ వ్యాఖ్యానించలేదు ప్రస్తుతానికిఅమెరికా పన్నాట్లలో ఏమీ మార్పుండదనీ డల్లెస్ వాషింగ్టన్‌కు తిరిగి వచ్చినతరువాత ఈ విషయం ఆలోచింపబడుతుందనీ ఆవర్గాలన్నాయి.

గతరాత్రి రష్యా ప్రధాని నికిటా క్రుశ్చేవ్ కూడా ఒక ప్రకటన చేస్తూ దూరప్రాచ్య వ్యవహారాలలో అమెరికా జోక్యం చైనాపై దాడికి దారితీసినప్పుడు మాత్రమే రష్యా కూడా రంగంలోకి దిగుతుందనిస్పష్టపరిచాడు

నేడు మాత్రం అమెరికన్ నౌకల సహాయంతోనే క్విమోయ్ దీవికి జాతీయచైనా సప్లయిలు చేరాయి, అయినా ఎట్టిసంఘటనా జరుగలేదు

(యు.పి.ఐ)

ఈయేడు కొత్తగా 1140 మంది టీచర్లు

కేంద్ర పథకం ప్రకారం రాష్ట్రంలో రిక్రూట్మెంటు

హైద్రాబాద్, అక్టో 6

ప్రాథమిక విద్యావ్యాప్తికి విద్యాధికుల్లో నిరుద్యోగ పరిష్కారానికి ఉద్దేశించి కేంద్రం తలపెట్టిన పథకం ప్రకారం యీ యేడాది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణనుండి 573 మంది టీచర్లను, ఆంధ్రనుండి 567 మంది టీచర్లను రిక్రూట్ చేసుకుంటుంది. విద్యా విషయకంగా తెలంగాణ వెనుకబడి ఉన్నందున ఎక్కువ కోటా కేటాయించబడింది.

వచ్చే మూడేళ్ళలోను 60 వేల మందిటీచర్లనుయావద్దేశంలోరిక్రూట్ చేసుకోవాలన్న కేంద్రపథకం ప్రకారం యీ యేడాదికి 15 వేల మందివరకూ తీసుకోబడుతారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1140 మందిని రిక్రూట్ చేసుకుంటుందన్నమాట,

1961 వరకూ యీ పథకం ప్రకారం అయ్యే ఖర్చులన్నీ కేంద్రమే భరిస్తుంది. తర్వాత మాత్రం రాష్ట్రాలు బాధ్యత వహించాలి.

ట్రెయినింగ్ పొందని వారికి శిక్షణ కాలంలో నెలకు 10 రూపాయలు స్టైపండు ఇవ్వబడుతుంది ఈ కొత్త టీచర్ల పని పర్యవేక్షణకై 23 మంది డిప్యూటీ స్కూళ్ళ ఇన్స్పెక్టర్లు నియమింపబడుతారు. గ్రామాలలో మహిళా టీచర్లకోసం నిర్మింపబడే 91 క్వార్టర్లూ తెలంగాణాలోనే నిర్మిస్తారు. ఒక్కొక్కదాని ఖర్చు 2న్నర వేలను మించదు. టీచరుకు 250 రూపాయల చొప్పున అవసర గ్రాంటు మంజూరైంది. (యు. పి. ఐ.)

ఫార్మోజా నుండి అమెరికా దళాలు ఉపసంహరించుకోబడాలి

తైవాన్ దినోత్సవ సభలో శ్రీ సుందరయ్య అభ్యర్థన

సికింద్రాబాద్, అక్టోబర్ 6

'తైవాన్' దినోత్సవం సందర్భంలో నిన్న సాయింత్రం చిత్రాలాకీసు వద్ద పెద్ద బహిరంగసభ జరిగింది. సికింద్రాబాద్ నగర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. సాంబమూర్తి అధ్యక్షత వహించారు.

శాసనసభలోని ప్రతిపక్షనాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ప్రసంగిస్తూ తమదేశవిమోచనానికి తైవాన్ ప్రజలు సాగించిన సమరాన్ని వివరించారు. ఫార్మోజా,క్విమోయ్ మట్సూ దీవులు చైనా భూభాగంలోనివేనని, చైనా అంతరంగిక వ్యవహారాలలో అమెరికా జోక్యం కల్గించుకొంటున్నదనీ ఆయనన్నారు. అమెరికా దళాలు ఉపసంహరించుకోబడాలన్నారు. శ్రీ ఆళ్వార్‌స్వామికూడా ప్రసంగించారు.

(యు. పి ఐ)

రైలు క్రింద పడి ఖైదీ ఆత్మహత్య

హైద్రాబాద్, అక్టో 6

ఇద్దరు పోలీసుకానిస్టేబిల్స్‌చే తీసుకొనివెళ్ళబడుతున్న విచారణలోనున్న ఒక ఖైదీవారిని తప్పించుకొని గూడ్సు రైలుక్రింద పడి చనిపోయిన సంఘటన విజయవాడ సమీపంలోగల తెన్నేరు నుండి వినవచ్చింది. గత శుక్రవారం నాడీ సంఘటన జరిగింది. రైలుక్రింద పండిన వెంటనే అతడుచనిపోయాడు.

తీసినప్పుడు మూతకి మేకు కూడా రంగంలోకి దిగుతుందనిస్పష్టపరిచాడు

కొద్దిరోజుల్లో విజయవాడలో నాటకశాల నిర్మాణం పూర్తి

రాజమండ్రిలో కూడా అలాంటి నిర్మాణం తలపెట్టాల్సిందిగా సినీనటుడు శ్రీ నాగేశ్వరరావు అభ్యర్థన

రాజమండ్రి, అక్టో 6

రాజమండ్రిలో సెప్టెంబర్ 31నుండి అక్టోబరు 5వ తేదివరకు జరిగిన కళాకళాని కే తనవారు నిర్వహించిన నాటకాలు, నాటక ప్రదర్శనల పోటీ సందర్భంగా ప్రముఖ సినీనటుడు శ్రీ ఎ.నాగేశ్వరరావుకు సన్మానం జరిగింది. ప్రదర్శనలలో బహుమతులు పొందినవారికి రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్-వి పట్టాభిరామారావు బహుమతులు పంచారు.

ఈ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ నాగేశ్వరరావు రాజమండ్రి పౌరులు తమ శక్తియుక్తులన్నీ చేర్చి నగరంలో ఒక నవీన ప్రదర్శనశాలను నిర్మించాల్సిందిగా కోరారు.

విజయవాడలో నాటకశాల నిర్మాణం కొద్దిదినాల్లో పూర్తి కాగలదని ఆయన ప్రకటించారు

[యు- పి- ఐ-]

మాజీకలాత్ పాలకుని అరెస్టు

పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ధిక్కరించి రాచరికాన్ని ప్రారంభించ దలచినందుకు చర్య

కరాచీ, అక్టో 6

మూడు లక్షల జనాభా 54 వేల చదరపు మైళ్ల వైశాల్యంగల మాజీ కలాత్ సంస్థానంలో తిరిగి తన రాజరికాన్ని స్థాపించడానికై లీనీకరణ ఒప్పందాన్ని ఉల్లంఘించి విప్లవాన్ని తలపెట్టి మాజీ పాలకుడు మీర్ అహ్మద్ యార్ ఖాన్‌ను పాకిస్తాన్ ప్రభుత్వం నేడు అరెస్టు చేసింది.

నేడు పాకిస్తాన్ భద్రతా చట్టం క్రింద మిరీకోటలో స్వగృహంలో అరెస్టు చేయబడిన కలాత్ నవాబును పశ్చిమ పాకిస్తాన్‌లోని ఏదో ఒక జైలులో నిర్బంధిస్తారని తెలుస్తున్నది ఈ అరెస్టు సమయంలో కొంత తిరుగుబాటు జరిగిందిగాని అదిఅణచబడిందని అధికార వర్గాలు తెలిపాయి.

కలాత్ సంస్థానం 1949లో పాకిస్తాన్‌లో విలీనమైంది. పాకిస్తాన్ ప్రభుత్వంతో తాను కుదుర్చుకున్న యథాస్థితి ఒడంబడిక అంశాలను పాకిస్తాన్ ప్రభుత్వం ఉల్లంఘించిందనీ ఈ విషయంలో కరాచీ అధికారులతో తాను నడిపిన సమాలోచనలు ఫలించలేదని పేర్కొంటూ తన సంస్థాన పరిపాలనాధికారాన్ని తిరిగి ప్రకటించడానికి మీర్ అహ్మద్ యార్ ఖాన్ నిన్న పూనుకున్నాడు.

ఆతని సంస్థానం బెలూచిస్థాన్‌లో ఉంది. అనేక వేలమంది బెలూచిస్థానీయులు, టర్కీ దేశస్థుల సమక్షంలో ఆతడు పాకిస్తాన్ పతాకాన్ని తొలగించి నిన్న తనవంశపారంపర్యంగా వస్తున్న పతాకాన్ని ఎగురవేశాడు.

ఈ విషయాన్ని నిన్నటి కరాచీ పత్రికలు ప్రకటించాయి. పాకిస్తాన్ అధ్యక్షుడు సర్ ఇస్కాయిల్ మీర్జా ఆతనికి కరాచీకి సంప్రదింపులకై రావలసిందిగా కోరితే నిరాకరించి మీర్జానే తన వద్దకు రమ్మన్నాడట

ఈ వేళ మాజీ కలాత్ పరిపాలకుడు మీర్ అహ్మద్ యార్ ఖాన్‌ను పాక్ పోలీసులు అరెస్టు చేయడంతో పాటు ఆతనికి ఇస్తున్న గౌరవ భృతిని ఇతర సౌకర్యాలనుకూడా పాక్ ప్రభుత్వంఉపసంహరించింది.(యు-పిఐ)

కాశ్మీర్ ప్రధాని ఢిల్లీరాక

న్యూఢిల్లీ, అక్టో 6

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ ఈవేళ న్యూఢిల్లీకి వచ్చారు. ఆయన ఇక్కడ నాలుగు రోజులుంటారు.

నేడు ప్రపంచాన్ని విభజిస్తున్న ఆర్థిక వ్యత్యాసాలే

ఆసియా- ఆఫ్రికాదేశాల సమస్యల్ని, అవసరాల్ని పాశ్చాత్యరాజ్యాలు అవగాహన చేసుకోవాలని ప్రధాని శ్రీ నెహ్రూ అభ్యర్థన

న్యూఢిల్లీ, అక్టో 6

ఒకవంక ఆసియా-ఆఫ్రికాలు, మరోవంక పాశ్చాత్యఖండమధ్యగల ఆర్థికజీవన వ్యత్యాసాలు తొలగింపబడనిదే ప్రపంచగమనము సుఖప్రదం కాజాలదనీ కాబట్టి పారిశ్రామికంగాముందడుగు వేసిన దేశాలు వెనుకబడిఉన్న ఆసియా-ఆఫ్రికా దేశాల అవసరాలను అభ్యర్థనలను అవగాహన చేసుకోవాలనీ నేడుభారతప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ వేళ విజ్ఞాన భవన్‌లో అంతర్జాతీయ ద్రవ్యనిధి-ప్రపంచ బ్యాంకు-అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్-సంస్థల వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ యీ సంస్థలు మొట్టమొదటిసారిగా ఆసియా అందునా ఢిల్లీలో సమావేశాలు జరుపుకున్నందుకు హర్షం వెల్లడించారు ఈ సంస్థలకు చెందిన 68 రాజ్యాలనుండి వచ్చిన 800 మంది ప్రతినిధులు యీ ఉదయం సమావేశాల ప్రారంభోత్సవానికి శ్రీ నెహ్రూ రాగానే ఘన స్వాగతమిచ్చి హర్షధ్వానాలుచేశారు.

ఆసియాలోని వివిధ దేశాలకు వాటి వాటి సమస్యలున్నాయి ఇదే సమావేశం 800 సంవత్సరాల క్రితం ఇక్కడ జరిగిఉంటే సాంకేతిక వ్యవహారాలు, శాస్త్రీయవ్యవహారాలు, పారిశ్రామిక రంగాలలో ఆసియా ప్రపంచరాజ్యాలన్నింటికన్న మిన్నగా ఉండేదని గ్రహించగలిగేవారు కాని ఏ కారణంవల్లనో ఆసియా అప్పటినుండి ప్రగమించలేదు పాశ్చాత్య రాజ్యాలు ముందడుగు వేయగలిగాయి అని ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు ఆ రోజులలో ఇండియా ముడి పదార్థాల ఉత్పత్తి దేశంగాదు. వాటినుండి తయారయ్యే వస్తువులను ఉత్పత్తిచేసిన దేశం, అందుకే పాశ్చాత్యులు ఇండియాకు ఆ రోజులలో వచ్చారు అప్పట్లో భారతదేశంలో జీవనస్థాయి ప్రపంచ దేశాలన్నింటికన్న మెరుగ్గా ఉండేది తర్వాత తర్వాత అదొక జీవన్మరణ సమస్యగా తయారైంది. ఇప్పుడు సమావేశమైన మీరంతా యీ పరిస్థితికిగల కారణాలను బడుగుదేశాల పరిస్థితుల్ని అవగాహన చేసుకొని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను అని శ్రీ నెహ్రూ అన్నారు. అవకాశాలు, అవసర సంపత్తును కల్పిస్తే అన్ని రంగాలలో ఆసియా పాశ్చాత్యదేశాల స్థాయినందుకోగలదని ఆయన ప్రకటించారు.

ప్రపంచంలో యీ నాడు నిజంగా ఉన్న విభజన అభివృద్ధి చెందిన పారిశ్రామిక రాజ్యాలకు, అభివృద్ధిచెందని బడుగు రాజ్యాల మధ్యనే అని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

రెండో పంచవర్ష ప్రణాళిక మోయలేని బరువన్నమాట ఒక విధంగా సబబే. ప్రణాళికాంశాలకు అవసరమైన సంపత్తి ఇక్కడలేదు. కాని దేశ అవసరాలను ప్రగతి కాంక్షను గమనించినప్పుడు మాత్రం యీ ప్రణాళిక చిన్న ప్రణాళికేనని తోచకపోదు అని ప్రధాని నెహ్రూ వివరించారు.

ముప్ఫయి నిముషాలపాటు నెహ్రూ అనర్గళంగా ప్రసంగించి కూర్చున్నప్పుడు తిరిగి హర్షధ్వానాలు మిన్నంటాయి.

తరువాత వివిధదేశాల ప్రతినిధివర్గ నాయకులు ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూకు అభినందనలు తెలిపారు. ప్రపంచబ్యాంకు,అంతర్జాతీయ ద్రవ్యనిధులసంపత్తులను అభివృద్ధిపరచాలన్న అమెరికా ప్రతిపాదనను అన్ని దేశాల ప్రతినిధులూతమ ప్రసంగాలలోబలపరిచారు.

బడుగురాజ్యాలు తమనాణెంలోనే తిరిగి చెల్లించే వీలులో దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వగల అంతర్జాతీయాభివృద్ధి వ్యవస్థ నిర్మాణాన్ని అమెరికా ప్రతినిధి సర్గ నాయకుడు రాబర్టు అండర్సన్ ప్రతిపాదించాడు.

డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు పీర్ జాకబ్సన్ ప్రతిపాదించిన అంతర్జాతీయ ద్రవ్యనిధి కార్యనిర్వాహకుని నివేదిక పరిశీలించబడింది

తరువాత సమావేశం రేపటికి వాయిదాపడింది. ఈ సమావేశం శుక్రవారంవరకూ సాగుతుంది.

[యు-పి-ఐ]

పేలుడు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

హైద్రాబాద్, అక్టో 6

కృష్ణాజిల్లా హనుమాన్‌పేట గ్రామంలో నిన్న మధ్యాహ్నం పామ్రగిపేలి ఇద్దరు చనిపోవడం, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడటం జరిగిందని నేడిక్కడ అధికారికంగా తెలుస్తున్నది.

ఆంజనేయులు, రామచంద్రరావు అనేవారు తమ యింటిలో మందుగుండుసామగ్రిని తయారుచేస్తుండగా అకస్మాత్తుగా అవిపేలి వారు వెంటనే చనిపోయారు వారి శరీరాలు ఎగిరి 10 గజాల దూరంలో పడినవి. ఆంజనేయులు భార్య మరియిద్దరు పొగగు వారికి గాయాలు తగిలినవి. రు 500 అన్తినష్టం సంభవించినది.

బోటు మునిగి 60 మంది దుర్మరణం

223 గొర్రెలు, రెండు గుర్రాలుకూడా

ఫతేగఢ్, అక్టో 6

పాజహాన్‌పూర్ జిల్లాలోగలరామందిర్ నదిలో నిన్న ఘోరమయినబోటు ప్రమాదం సంభవించి 60 మంది దాదాపు చనిపోయారని తెలియవచ్చింది.

కిలాపూర్ ఘాట్ సమీపంలో యీ బోటు మునుక జరిగింది

బోటులోఉన్న 60 మంది చనిపోవడమే కాక నదిని దాటడానికి బోటు ఎక్కించబడిన 223 గొర్రెలు, రెండు గుర్రాలు కూడా నదిలో కొట్టుకొని పోయాయి.

సహాయకార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి. (యు పి)

హరిజన సంక్షేమ దినోత్సవం

తూ. గో. జిల్లా వేకి గ్రామంలో

కాకినాడ, అక్టో 6

ఇటీవల తూ. గో. జిల్లా రామచంద్రపురం తాలూకాలోని వేకి గ్రామంలో హరిజన సంక్షేమ దినోత్సవం జరుపబడినది. తూ. గో. జిల్లా హరిజన సేవక సంఘం తరపున శ్రీ కొ. శకలోపం, శ్రీ మల్లపణిశాస్త్రి గారలు నాయకత్వం వహించిరి. 29వ తేదీనాటికే హరిజన ప్రచారకులు శ్రీ ఎస్. వి. రత్నం, శ్రీ ఆర్. వి. రత్నంగారలు ఆ గ్రామంచేరి సవర్ణ హరిజన పెద్దలను గ్రామస్థులను కలిసి అన్ని యేర్పాట్లుచేసిరి. పామర్రు ఏరియా విలేజిగైడ్ శ్రీ పొన్నాడ శ్రీనివాసరావుగారు పూర్తిగా సహకరించిరి. గ్రామంలోని ముఖ్యులు శ్రీ కొలూరి మీరాసాహెబుగారు ఈ ఉద్యమమునకు మొదటినుండి అభిమానులు, కార్యక్రమం దగ్గరవుండి నడిపించిరి.

30వ తేదీ ఉదయమునే హరిజన అరుంధతీయ వాడలలో పారిశుద్ధ్య, విద్యా ప్రబోధం జరిగినది సభ జరిగినది. శ్రీ శకలోపం, శ్రీ వణిశాస్త్రి గారలు అస్పృశ్యతా నివారణ పారిశుద్ధ్య విద్యాప్రబోధనలు గాంధీజీ ఆశయములపైన మాట్లాడిరి. గ్రామపెద్దలు కొంత నిరుత్సాహపర్చుటచే మొదట వెనుకంజవేసినను హరిజనులు ప్రచారకుల కృషివలన తిరిగి గామనీధులగుండా ప్రభాతఫేరీ నగర సంకీర్తనంతో ఊరేగింపులో పాల్గొనిరి. గ్రామపెద్దలు గ్రామాధికారులు గ్రామస్థులందరితోనుకలిసి శ్రీ సోమేశ్వరస్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయములలో ప్రవేశించి సమష్టి ప్రార్థనలు జరుపబడినవి అర్చకులు తీర్థప్రసాదములనిచ్చి భక్తిశ్రద్ధలుచూపిరి. హరిజనులు భజనలుచేసి భక్తినిచూపిరి. జిల్లా హాస్టలు కాలికల గీతములు, శ్లోకములు, మంత్రపుష్పము పఠించిరి. అందరూ ఆనందించిరి.

తర్వాత దేవాలయములవద్ద జరిగిన సభకు శ్రీ రావిశాల కృష్ణమూర్తి సాంఘికవిద్యా అర్హనై జరు అధ్యక్షతను శ్రీయుతులు శకలోపం, వణిశాస్త్రి గారలు గాంధీజీ ఆశయములు, నిర్మాణ కార్యక్రమం అస్పృశ్యతా నివారణావశ్యకతలపై మాట్లాడిరి పిమ్మట శ్రీ కొలూరి మీరాసాహెబుగారింట సమష్టివిందు భోజనం జరిగినది.

అంతర్జాతీయ టెలీ కమ్యూనికేషన్‌ల మహాసభ

ఉపాధ్యక్షుడుగా భారతీయుని ఎన్నిక

జెనీవా, అక్టోబరు 6

అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్స్ యూనియన్ సభకు ఉపాధ్యక్షులలో ఒకరుగా భారతదేశం నుంచి వెళ్ళిన శ్రీ ఆర్. సి వైశ్ నియమితులయినారు.

ఈ సమావేశం రెండు మాసాల పాటు జరుగుతుంది. ఇందులో 66 దేశాలనుంచి టెలిగ్రాఫ్, టెలిఫోన్ కమ్యూనికేషన్‌ల నిపుణులు పాల్గొంటున్నారు.

అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ ఒడంబడికలోని అంతర్జాతీయ టెలిగ్రాఫ్ టెలిఫోన్ సూత్రాలను సవరించటం, తద్వారా ఇందుకు సంబంధించిన ఆధునిక సాంకేతిక, నిర్వహణ పద్ధతులను తెలుసుకొనటం వగయిరా అంశాలను వీరు పరిశీలిస్తారు.

అధిక వేగపు ఫాసిమైల్ ప్రసారం ద్వారా టెలిగ్రాములు పంపటము, కొత్త రేడియో టెలిఫోను సర్క్యూట్లు వార్తా ప్రసార రంగంలో అధికమవుతున్నవి. ఆటోమాటిక్ పద్ధతులవంటి విషయాలను నిపుణుల సంఘాలు పరిశీలించినవి. ప్రామాణిక విధానాల ద్వారా అంతర్జాతీయ సహకారము, సమన్వయ సాధించటానికి ఉద్దేశించబడిన సూత్రాలను 1956 లో సవరించటం జరిగింది.

ఈ సమావేశానికి రెండవ వైస్ చైర్మన్‌గా డి. డోనాల్డుసన్ (న్యూజీలాండ్) ఎన్నికైనారు స్వీడన్ రాయల్ బోర్డు ఆఫ్ కమ్యూనికేషన్స్‌కై రెక్టర్ జనరల్ డాక్టర్ హాకన్ ట్రైర్క్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైనారు.

నేడు, రేపు, ఎల్లుండి.
8-30 గం॥ మ్యాటినీలు
త్యాగయ్య
(కొత్త కాపీ) (తెలుగు)
తా॥ వాగయ్య, జయమ్మ
ప్రభాత్ హైద్రాబాద్
Bahar.

విళంబినామ సం॥ భాద్రపద బ॥ నవమి రా 6-29 పునర్వసు ఉ 9-14 సా వ. 5-9 మొ; 6-44 వరకు (శాలివాహన శకము: 15-7-1880) 1958 సెప్టెంబర్ 7 మంగళవారము

సర్వోదయం

"సర్వోదయతత్వజ్ఞానానికి సంబంధించిన ఆలోచనలన్నీ సమన్వయాత్మకమైనవే. అంటే అన్ని భావాలను సమన్వయం చేసుకొని ఒకే పంథాలో నడిపించగల శక్తి సర్వోదయంలో ఉంది."

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1958 అక్టోబర్ 7
మంగళ వారము

భారత జాతీయ సమైక్యత

ఈ వారము వివిధ ప్రాంతాలలో గాంధీ జయంత్యుత్సవాలు జరుగుచున్నవి. దేశ నాయకులు ఈ ఉత్సవాల వేదికలనుండి గాంధీజీకి జోహారు అర్పించి, ఆయన ఆశయాలను, ఉపదేశాలను సంస్మరించి, ప్రజలలో ప్రబోధము గావించుచున్నారు. ఈ సందర్భమున ప్రసంగించినవారిలో శ్రీ కె. యం. మున్షీగారు బొంబాయి నగరమున తెలిపిన సంగతులు ప్రత్యేకముగా గమనించదగియున్నవి. మన దేశ పరిస్థితులను సమీక్షించు, శ్రీ మున్షీగారు యీనాడు భారత దేశ సమైక్యతకు భంగము కలుగజేయు విచ్ఛిన్నకర శక్తులు గోచరించుచున్నవని తెలిపియున్నారు. ఈ విచ్ఛిన్నకరశక్తులు వివిధ ప్రాంతాలలో వివిధ స్వరూపాలను దాల్చి, తల యెత్తి, విజృంభించుచున్నవి. వీనిని సకాలములో నిరోధించకపోయినచో చరిత్ర పునరావృత్తమై, చిన్నచిన్న రాజ్యాలు యేర్పడి మన జాతీయతకు గొడ్డలిపెట్టు కాగల పరిణామాలు వ్యాప్తినొందు ఉపద్రవము కనుపించుచున్నది. కావున దేశ నాయకులు, యీ విషయములో తరుణము మించిపోవకముందే, తమ కర్తవ్యమును నెరవేర్చవలసియున్నది. గాంధీ జయంత్యుత్సవ సందర్భమున ప్రతి పౌరుడు తీసికొనవలసిన దీక్ష ఇదియే.

శ్రీ మున్షీగారి ఉపన్యాసములోని కొన్ని సంగతులను ఇక్కడ ఉల్లేఖించుట అవసరమై యున్నది వారు తమ ప్రసంగములో" ... గాంధీజి నాయకత్వము క్రింద, క్రమశిక్షణ కలిగి, స్వార్థత్యాగులైన దేశసేవకులతో కాంగ్రెసు సంస్థ పనిచేసినది. కాని యీ నాడు కాంగ్రెస్ పరిస్థితి యేమి? మన క్రమశిక్షణ మంటిలో గలిసినది. కొన్ని రాష్ట్రాలలో అధికార దాహముచేత కాంగ్రెస్ వాదులు ఒకరితో నొకరు సంఘర్షణ పడుచు, అవినీతికర చర్యల ఆరోపణలను పరస్పరము చేసికొనుచున్నారు. ఈ అధికార దాహము క్రింద దేశాభ్యుదయ కృషి సలిగిపోవుచున్నది." అని తెలిపియున్నారు. తరువాత శ్రీ మున్షీగారు "... భారత జాతీయత యీనాడు విచ్ఛిన్నము కాగల ఉపద్రవము నెదుర్కొనుచున్నది విచ్ఛిన్నకర శక్తులు వివిధ రాష్ట్రాలలో వివిధ రూపాలలో విజృంభించుచున్నవి." ..... మనము యీ విచ్ఛిన్నకర శక్తుల వలన కలుగగల ఘోర ప్రమాదమును గూడ గుర్తించలేని స్థితికి దిగజారిపోయినామను సందేహము కలుగుచున్నది" అని పెచ్చరించి యున్నారు.

ఒక అర్ధ శతాబ్దము పైగా, దేశ నాయకులు అధిక సంఖ్యలో ఆత్మార్పణ గావించి, చేసిన కృషి ఫలితముగా భారత దేశానికి స్వాతంత్ర్యము లభించినది. స్వాతంత్ర్య సంపాదన కృషిలో ప్రాంతీయాది విభేదాలు తలయెత్తలేదు. స్వరాజ్యమును సాధించుటకు నిర్వహించిన ఉద్యమాలకు భారత జాతీయత ప్రధాన ప్రాతిపదికగా నుండెను. ఈవిధముగా సంపాదించిన స్వరాజ్యములో పదిసంవత్సరాల కాలమున ప్రాంతీయాది విభేదాలు తలయెత్తి, దేశ సమైక్యతను భగ్నము చేయు ప్రమాదము గోచరించుచున్నది. భారత దేశం సర్వతోముఖాభివృద్ధిని పొందవలెననినచో, ప్రపంచములో అర్హస్థానము నాక్రమించవలెననినచో హిమాలయ పర్వతాల నుండి, కన్యాకుమారి వరకు గల దేశము అంతయును ఏకఖండమను భావముతో మన జాతీయత వర్ధిల్లవలసి యుండును. ఇందుకు బదులుగా మతము, వర్గము, ప్రాంతము, కులము అను భావాలు చెలరేగి, యే ప్రాంతమునకు ఆప్రాంతమే తన ప్రయోజనాలను గూర్చి ఆలోచించుకొనుట జరిగినచో మన భవిష్యత్తుకు గొప్ప అపాయము కలుగగలదని మన గత చరిత్ర ఉద్ఘోషించుచున్నది. శ్రీ కె. యం. మున్షీ చేసిన హెచ్చరికలోని ఉద్దేశము ఇదియే. భారత పౌరులు యీ సత్యమును గుర్తించి, తమ బాధ్యతలను నెరవేర్చవలసి యుండును.

అమెరికాలో టీవాడకం

ప్రోత్సహించడానికి తేనీటికేంద్రం ఏర్పాటు

న్యూయార్క్, అక్టో 6

అమెరికాలో తేయాకు వినియోగం పెంచడానికి అమెరికన్ తేయాకు పరిశ్రమ 25 లక్షల డాలర్ల పథకాలు ప్రకటించింది.

ఈ పథకాలలో వచ్చే సంవత్సరానికల్లా న్యూయార్కునగరములో తేనీటి కేంద్రాంస్థాపించటంఒకటి. ఈ తేయాకు వినియోగాభివృద్ధి ఉద్యమంలో ప్రజల దృష్టిని కేంద్రీకరించే నిమిత్తము, ఈ కేంద్రంలో ముందు తేయాకు ఉత్పత్తి దారు దేశాలు - భారత దేశం, సింహళం, ఇండొనీషియా - సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తవి.

ఆహార పదార్థాల ప్రదర్శనలు సెమినార్లకు కూడా ఈ కేంద్రంలో సౌకర్యాలు కలుగజేస్తారు. అయిదు అంతస్తుల భవనంలో ఈ కేంద్రం నెలకొల్పుతారు. ఈ భవనాన్ని ఇందు నిమిత్తం అమెరికా టీ కౌన్సిల్ సంపాదించింది. ఈ కేంద్రం నిర్మాణావసరాలకు, తేయాకు పరిశ్రమకు అనుగుణంగా ఈ భవనం పునర్నిర్మాణం గావించబడింది. ఆవిధంగా దానికిఅలంకరణలు చేశారు.

ఈ కేంద్ర స్థాపనకు, అభివృద్ధి ఉద్యమానికి సంబంధించిన పథకాలను వెల్లడిస్తూ టీ కౌన్సిల్ ఛైయిర్మన్ రాబర్ట్ స్మాల్ వుడ్ ఈ కేంద్ర స్థాపన టీ కౌన్సిల్ అవతరణనాటినుంచీ ఈ రంగంలో అపూర్వమైన ముందడుగు అన్నారు. ఈ కౌన్సిల్ 8 సంవత్సరాల నాడు స్థాపితమయింది. భారత, సింహళ, ఇండొనీషియా ప్రభుత్వాలు, అమెరికా టీ అసోసియేషన్ దీన్ని ఉమ్మడిగా నిర్వహిస్తున్నవి.

ఇక్కడ తేయాకు పరిశ్రమ వార్షిక సమావేశంలో శ్రీ స్మాల్ వుడ్ ప్రసంగిస్తూ, నేటి అమెరికన్ తేయాకు పరిశ్రమ ఎన్నడూ లేనంత ఆరోగ్యవంతంగా ఉన్నదన్నారు. ఈ సంవత్సరం దేశంలో టీ వినియోగం 1060 టన్నుల పొండ్లదాకా పెరగగలదనీ - అంటే 6 శాతం హెచ్చుతుందనీ ఆయన జోస్యం చెప్పారు 1959 లో మరో 6 శాతం కూడా పెరుగవచ్చునన్నారు ఆయన.

ఈ కొత్త టీ కేంద్రం వివరాలను ఈ సమావేశానికి హాజరయిన 800 మంది టీ కౌన్సిల్ సభ్యులకు తెలియచేశారు ఈ భవనం మొదటి రెండంతస్తులలోనూ కేంద్రంకార్యకలాపాలు నిర్వహిస్తారు. ఇందులో ఒక ఆడిటోరియం ఏర్పాటు చేస్తారు. ఈ ఆడిటోరియంలో చలనచిత్రాలు, తదితర ప్రదర్శనలకుసౌకర్యాలు సమకూర్చుతారు. ఇందులో గృహోపకరణాల ప్రదర్శన గదులు కూడా ఉంటవి.

పోతే ఈభవనం మూడూ, నాల్గూ అంతస్తులలో టీ అసోసియేషన్, టీ కౌన్సిల్ సిబ్బంది ఉంటుంది. అడుగు భాగంలో అతిథుల సత్కారం వగైరా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఫ్యాక్టరీలకు చెఱకు సరఫరా చేసిన చాలాకాలానికి గాని రైతులకు డబ్బుముట్టడంలేదు

ఫలితంగా రైతులకు అనేక యిబ్బందులు

(మాస్టర్ విలేఖరి)

హైద్రాబాద్ అక్టోబర్ 4

ఆంధ్రప్రాంతంలోని చక్కెర ఫ్యాక్టరీలు తమకు చెఱకు సరఫరా చేసిన రైతులకు సకాలానికి డబ్బు యివ్వకపోవడం వలన రైతులు అనేక యిబ్బందులకు లోనవుతున్నట్లు తెలుస్తున్నది.

ఒక్క సామర్లకోట ఫ్యాక్టరీ మినహా ఆంధ్రలో మరే చక్కెర ఫ్యాక్టరీ కూడ చెఱకు ఉత్పత్తి దారులకు సకాలానికి డబ్బు ఇవ్వడం లేదట, సామర్లకోట తరువాత పుయ్యూరు ఫ్యాక్టరీ కొంత వరకూ మెరుగని చెప్పబడు తున్నది. మిగిలిన ఫ్యాక్టరీలు చెఱకు సరఫరా చేయబడిన చాల మాసాలకుగాని డబ్బు యివ్వడం లేదట, విశాఖపురంలోని కిర్లంపూడి ఘగర్ ఫ్యాక్టరీ వారు 18 నెలల వరకూ డబ్బుయివ్వడం లేదట ధనిక రైతులు కొందరు యీ జాప్యానికి తట్టుకో గల్గుతున్నా సామాన్య రైతులు చాల యిబ్బందులకు గురవుతున్నారని తెలియవచ్చింది. డబ్బు ఏరోజున యిస్తారని అడగడానికి ఆ సమీప గ్రామాలనుండి ఫ్యాక్టరీకి తరచు వస్తూ రైతులు రిక్షాలకు, హోటల్స్‌కు చాల ఖర్చుచేయవలసి వస్తున్నది.

ఆ యిచ్చే డబ్బయినా ఒకేసారి యివ్వడం జరగడంలేదు. దఫదఫాలుగా యివ్వడం వలన రైతు తాను చేసిన అప్పును తీర్చలేకపోగా ఆ కొద్ది మొత్తాన్ని మామూలు ఖర్చులకు వినియోగించి మరి శోచనీయమైన స్థితిలో పడిపోవడం జరుగుతున్నది.

దక్షిణాది పట్ల నిరాదరణ

ఫ్యాక్టరీవారు సకాలానికి డబ్బు చెల్లించకపోవడానికి అనేక కారణాలు చెప్పబడు తున్నవి. భారత ప్రభుత్వం చక్కెర అమ్మకానికి ఉత్తర దేశంలోని ఫ్యాక్టరీలకే రిలీజ్ అనుమతిని యిస్తున్నదనీ, దక్షిణ దేశంలోని ఫ్యాక్టరీలపట్ల నిరాదరణ చూపబడుతున్నదనీ చెప్పబడుతున్నది

ఈ కారణంగా ఒకోఫ్యాక్టరీకి సుమారు రు 40 లక్షల విలువచేసే చక్కెర నిల్వపడి పోతున్నదనీ, అది అమ్మి డబ్బు రాబట్టుకొనే అవకాశం లేక ఫ్యాక్టరీ రైతులు సరఫరా చేసిన చెఱకు వెనువెంటనే డబ్బు యివ్వలేక పోతున్నదని చెప్పబడుతున్నది.

ఉద్యోగుల అవినీతి

అదిగాక ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్, అకౌంటెంట్ కలసి 'కమీషన్' వ్యాపారం చేస్తూ ఫ్యాక్టరీకి విపరీతమైన నష్టాన్ని కల్గించడం కూడ ఫ్యాక్టరీ సకాలానికి రైతులకు డబ్బు చెల్లించలేక పోవడానికి కారణమని తెలుస్తున్నది

చక్కెరకు బజారులో రు. 110 వరకూ ధర ఉన్నా బస్తాకు రూపాయి కమీషన్ యివ్వజూపిన వారికి రు. 80 చొప్పున అయినా అమ్మడానికి వీరు సిద్ధపడుతున్నారట. అమ్మే బస్తాల సంఖ్యను బట్టి వీరికి వేల సంఖ్యలోనే కమీషన్ దొరుకు తుందట. నిజానికి యీ ఉద్యోగులు యివ్వాలంటే సకాలానికి రైతులకు డబ్బును యివ్వగలరనీ, అయినా వారలా చేయడం లేదనీ తెలుస్తున్నది

చెఱకు ఉత్పత్తిదార్లకు వారు సరఫరాచేసిన చెఱకుకు చాల ఆలస్యంగా డబ్బు యివ్వడంవలన వడ్డీ మిగులుతుందని కూడ కొందరు ఫ్యాక్టరీ యజమానులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఏమైనా యీ పరిస్థితిని కొనసాగించడం అవాంఛనీయం. రైతుజనోద్ధారకుడైన రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి యిప్పటికైనా యీ విషయాలను గ్రహించి, యీ సందర్భంలో ప్రభుత్వం ఏమిచేయగలదో పరిశీలించి రైతులకు సకాలానికి డబ్బు అందేట్లు చేయడానికి అవసరమైన చర్యల్ని గైకొనాలని కోరబడుతున్నారు.

...—

శ్రీపుసులూరి కోదండ రామయ్య పదయాత్ర

వివిధ గ్రామాలలో ప్రజల ఘనస్వాగతం

పోలవరం, అక్టోబర్ 6

ప్రముఖ శాసన సభ్యులు శ్రీ పుసులూరి కోదండరామయ్య గారు ప్రదేశ్ కాంగ్రెసు ఆదేశాన్ననుసరించి అక్టోబర్ 2 వ తేదీ గాంధీజయంతిరోజు మధ్యాహ్నం 3 గంటలకు గిరిజన కొండరెడ్డి శ్రీరాజులరెడ్డి, గిరిజన కోయ శ్రీ భీమరాజు దొరతో కలసి "గాంధీకీ జై" అనే నినాదాలతో "పదయాత్ర"ను ప్రారంభించారు.

సాయింత్రం 6 గంటలకు గోదావరి వరదవల్ల చాలా నష్టపడిన గిరిజన గ్రామం మామిడిగొంది చేరారు. శ్రీ కోరగంపెంటయ్యదొర నాయకత్వాన గ్రామ ప్రజలంతా ఎదురేగి శ్రీకోదండ రామయ్యగార్కి అఖండమైన స్వాగతంచెప్పారు అందులో చాలామంది స్త్రీలు ఉన్నారు. రాత్రి శ్రీయర్రయ్యదొర అధ్యక్షతలోగొప్ప సభ జరిగింది. అధ్యక్షుడు గత 38 సంవత్సరాలు కోదండ రామయ్యగారు కాంగ్రెసుకు, గిరిజనులకు చేసిన సేవను ప్రస్తుతించారు.

కోదండ రామయ్యగారు కృతజ్ఞతలు తెలుపుతూ తాను ఏమైనాచేస్తే అదంతా గాంధీజీ ప్రభావం వలన చేసిందేనని, తన ప్రత్యేకత ఏమీలేదనీ అన్నారు. వెహూళ్ళి నాయకత్వాన గల ప్రభుత్వాన్ని బలపర్చితే ప్రపంచ శాంతి గిరిజన, హరిజన సంక్షేమకృషి జరగగలవని చెప్పారు.

అక్టోబర్ 3 వ తేదీన కోయదొరలతోబాటు ఆయన పాలమయ్యపేట చేరారు అక్కడ శ్రీ కాటాబత్తుల లక్ష్మయ్య నాయకత్వాన ప్రజలు స్వాగతం చెప్పారు. సాయింత్రం బహిరంగసభ జరిగింది.

సాయింత్రం 6 గంటలకు పైడిపాక చేరివారు. కోదండ రామయ్యగారు పదయాత్రలో వస్తున్నారని తెలిసి గ్రామస్థులు ప్రతి గ్రామంలో వారికి ఎదురేగి ఘనస్వాగతమిచ్చి గౌరవించారు. 3 వ తేదీ రాత్రి పైడిపాక గ్రామంలో గొప్ప బహిరంగ సభ జరిగింది.

ఈవిధంగా అక్టోబర్ 5 వ తేదీ వరకూ ఆయన గోదావరి నదీ తీరానగల గ్రామాలలో "పదయాత్ర" జరిపి 5 వ తేదీ రాత్రి పోలవరం చేరుకొన్నారు.

ఆయన 6 వ తేదీన కొయ్యలగూడెంలో ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు కార్యక్రమంలో పాల్గొని 7 వ తేదీ నుండి పట్టిసీమ, తాడిపూడి మున్నగు గ్రామాలలో "పదయాత్ర" జరుపుతారు.

—

వెనకచిక్కిన దేశాలకు అణు విద్యుచ్ఛక్తి యంత్రాల సమస్య

పరిశీలనకు ప్రపంచ సంస్థ నిర్ణయం

వియన్నా, అక్టోబరు 6

అభివృద్ధిచెందని దేశాలలో అణు విద్యుచ్ఛక్తి యంత్రాల అవశ్యకత గురించి పరిశీలన జరుపాలని అంతర్జాతీయ పరమాణుశక్తి సంస్థ కార్యక్రమ, సాంకేతిక, బడ్జెటీ విషయాల కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది.

డొమినికన్ రిపబ్లిక్, మొరాకో, పాకిస్తాన్ టునీసియా, అరబ్ రిపబ్లిక్‌లు ప్రతిపాదించిన ఈ తీర్మానంలో 1959 అంతర్జాతీయ పరమాణుశక్తి సంస్థ గవర్నర్ల బోర్డు రూపొందించిన పథకాలను బలపరచటమైంది.

ఈ తీర్మానంలో, పరిశీలనజరపాలని కోరటంతోపాటు, అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక ప్రయోజనాలకు బాగా పనికివచ్చే, చిన్న, మధ్యతరగతి అణు విద్యుచ్ఛక్తి రియాక్టర్లనుగురించి నిరంతరంగా పరిశీలించటానికి చర్యలు తీసుకోవాలని బోర్డును కోరటమైంది.

అభివృద్ధి చెందని దేశాలలో శాస్త్రజ్ఞులకు, సాంకేతిక, ఇంజనీర్లను శిక్షణ ఇచ్చే కార్యక్రమాలను రూపొందించటానికి, అమలు జరపటానికి ఈ తీర్మానం అంతర్జాతీయ పరమాణుశక్తి సంస్థ సహాయాన్ని కోరుతున్నది.

కాంగ్రెసు జండాక్రింద 500 మంది ప్రమాణం

శ్రీ నంబూరి శ్రీనివాసరావు ప్రచార కార్యక్రమములో

ఏలూరు, అక్టోబర్ 6

1-10-58 వ తారీఖు ఉదయం 8 గం॥ కు ఏలూరు తాలూకాలో దుగ్గిరాల, శనివార పుపేటలలో శ్రీ నంబూరి శ్రీనివాసరావు ఎం. ఎల్. ఏ. నాయకత్వాన శ్రీ గుడిమెట్ల గంగరాజు శ్రీ యేసు పాదము శ్రీ యలమాటి లోకనాథరావు వగయిరా కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు ప్రచారము సాగించారు. సుమారు 500 మంది స్త్రీ పురుషులు కాంగ్రెస్ జాతీయ పతాకముక్రింద ప్రయాణం చేశారు. బాపూజీ నాయకత్వాన కాంగ్రెసు సంస్థ దేశానికిచేసిన సేవను వివరించారు. హరిజనాభ్యుదయ కార్యక్రమంలో ప్రభుత్వంనెరపుచున్న సేవా సహాయాలను గురించి యు, పంచవర్ష ప్రణాళిక-దాని ఉత్కృష్టతను గురించియు, కాంగ్రెసు ప్రభుత్వం దేశాభ్యుదయానికి చేయుచున్న కృషిని గురించి వివరించారు.

2-10-58 వ తారీఖున గాంధీ జయంతి వారోత్సవం సందర్భంగా చింతలపూడి తాలూకాలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ధర్మాజిగూడెం హరిజనవాడలో గాంధీ జయంత్యుత్సవం జరిపారు. హరిజనవాడను శుభ్రపర్చి, గాంధీజీ హరిజనులకు చేసిన సేవను వివరించారు. కాంగ్రెసు సంస్థ దేశానికి చేయుచున్న సేవను ఉగ్గడించారు. శ్రీ నంబూరి శ్రీనివాసరావు నాయకత్వాన శ్రీ గద్దె వెంకటేశ్వరరావు, శ్రీ గుడిమెట్ల గంగరాజు, (జిల్లా కాంగ్రెసు కార్యదర్శి) శ్రీ యలమాటి లోకనాథరావు వగయిరా కాంగ్రెసు వర్కర్లు వున్నారు. కాటంరెడ్డి పాలెం గ్రామంలో హరిజనులకు ప్రభుత్వం కట్టుచున్న కాలనీని దర్శించారు సుమారు 80 గృహములు నిర్మాణంలో వున్నవి. పంచవర్ష పథకాలక్రింద దేశంలో జరుగుచున్న అభ్యుదయ కార్యక్రమాలను గురించియు, అందుకు ప్రజల సహకారము ఎంతవరకు అవసరమో వివరించారు.

అక్టోబర్ 3 వ తేదీన చింతలపూడి తాలూకా కాంగ్రెసు అధ్యర్యాన ప్రచారం జరిగింది. శ్రీ నంబూరి శ్రీనివాసరావు శ్రీ రెడ్డి సత్యం శ్రీ జి. కృపాలినీ వగయిరా కాంగ్రెసు వర్కర్లు పాల్గొన్నారు. మల్లాయగూడెం, కొత్తగూడెం. పోతునూరు వగయిరా గ్రామాలలో రైతులను, హరిజనులను, సామాన్య ప్రజానీకాన్ని కలసి కొని గాంధేయ సిద్ధాంతాలను వివరించారు. పంచవర్ష పథకాల యొక్క ప్రాశస్త్యమునుగురించి ప్రబోధించారు. రాత్రి 8 గంటలకు పోతునూరులో బహిరంగసభ జరిగింది. గ్రామ ప్రముఖ రైతులు కూలీలు పాల్గొని నాయకులు ఉపన్యాసాలు అమూలాగ్రంగావిని ఆనందించారు. తాలూకాలోగల ప్రజలంతా గాంధేయ సిద్ధాంతాల ప్రాశస్త్యము విన్నారు.

—

హిందీ ఉద్యమంలో రాజకీయాలు

శ్రీ తెన్నేటి విశ్వనాథం వివరణ

విజయనగరం, అక్టో 6

"హిందీ ప్రోపాద్యమంలో రాజకీయాలు ప్రవేశించనంతవరకూ జాతీయ భాషగా హిందీని మనం అంగీకరించవలసిందే, కాని నేడు హిందీ ఉద్యమం వెనుక ఒక రాజకీయ శక్తి కనబడుతున్నది, రాజాజీలాటి మేధావులుకూడ ఒకప్పుడు హిందీ జాతీయ భాషగా ఉండాలని ప్రచారం చేసినవారే, కాని నేడు హిందీ భాషోద్యమం వెనుక ఒక రాజకీయ శక్తి ఉన్నట్లు రాజాజీకి కనిపించింది. నాకు కూడ అదే అనుమానం కలుగుతున్నది" అని భారత ప్రభుత్వ కంపెనీ లాసలహా సంఘాధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం సెప్టెంబర్ 30 వ తేదీన యిక్కడ హిందీవాదుల సమావేశములో ప్రసంగిస్తూ అన్నారు.

ఫ్రాంక్ ఆంథోనీ విమర్శ

న్యూఢిల్లీ, అక్టో 6: ఆంగ్లో-ఇండియన్ల నాయకుడు ఫ్రాంక్ ఆంథోనీ, ఎం పి. నిన్న యిక్కడొక ఆంగ్లో ఇండియన్ సమావేశంలో ప్రసంగిస్తూ హిందీ మతతత్వంతో కూడిన ఉద్యమమనీ, హిందీని అధికార భాషగా తాము ఆమోదించజాలమనీ అన్నారు.

—

అక్కిరాజు చంద్రమౌళిశర్మ కావ్యగానం

హైద్రాబాద్, అక్టో 6

తేది 8-10-1958 బుధవారము సాయంత్రం 6-30 గంటలకు శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయ (సుల్తాన్ బజారు) భవనమువందుకవితాకళానిధి శ్రీ అక్కిరాజు చంద్రమౌళిశర్మ కావ్యపఠనము చేయుదురు. శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి అధ్యక్షులుగా నుందురు.

నెల్లూరు జిల్లా మెట్ట ప్రాంతములలో వర్షాభావంవల్ల దురవస్థలు

నెల్లూరు, అక్టోబర్ 6

1957 అక్టోబరులో కురిసిన వర్షం తర్వాత నెల్లూరు జిల్లాలో యీనాటికి పట్టమని నాలుగు పదునులవర్షం జిల్లా వ్యాపితంగా పడిన పాపాన పోలేదు. పెన్నానదికి డెల్టాక్రింద భూములలో మినహా పచ్చని పైరెచ్చటా కనిపించదు. డెల్టాలో పైరుకూడా వర్షంలేక నేలకు కరచుకొనియుంది.

ఇక జిల్లాలో మెట్టప్రాంతముల విషయం వర్ణనాతీతం గత సంవత్సరములో చాలా ప్రాంతములందు వర్షాభావమువలన పైర్లుపోయి రైతులు తీరని దెబ్బతిని యుండిరి. గత సంవత్సరమేమిటి. దాదాపు ఏడు సంవత్సరాలుగా యీ జిల్లాలో అధికభాగం వర్షాభావములో బీభత్సమవుతున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన సీజనల్ రిపోర్టులో కూడా నెల్లూరు జిల్లా మొత్తము రాష్ట్రంలో తక్కువ వర్షపాతం పడే జిల్లాలని కూడా ఉదాహరించారు. ఇంగ్లీషు ప్రభుత్వ కాలములో కట్టిన ప్రాజెక్టులు మినహాచెప్పకోదగిన ప్రాజెక్టులు యీకాలంలో కట్టినవిలేవు. పోనీ మైనరు ఇరిగేషన్ వర్క్సునయినా వర్షాభావముతో పీడించబడే ప్రాంతములలో ప్రారంభించారాఅంటే అదీ లేదు. ఫలితం, ఘోరమైన వ్యవసాయ దుస్థితి. ఉదాహరణగా మహిమలూరు, ఆత్మకూరు చెరువులు ఈచెరువులక్రింద ఒక్కొక్కదానికి మూడేసివేల ఎకరముల మాగాణి యుంది. కాని చెరువులు నిండడం మాత్రం దుర్ఘటం. బొగ్గేటి కాలువలు యుండన్నీ విస్తృతోజనం. 1954 లో ఆత్మకూరు చెరువు అభివృద్ధికి శాంతను అయినధనంలో ఇంతవరకు కాలువపని జరుగలేదు మహిమలూరు చెరువు రీమాడల్ చేసే ప్రయత్నమే తలపెట్టలేదు. కొద్దిగా వచ్చిన నీటితో నాట్లువేశారు నీరయిపోయి పైర్లు భగ్గుమనిమండి పోతున్నాయి. ఎకరం ఒకటికి 50 మంది తీసినా తరగని కలుపు పెరిగిపోయింది. ఇదే పరిస్థితిదాదాపు మెట్టప్రాంతములలో అన్ని చెరువులక్రిందకనిపిస్తూంది.

గత సంవత్సరము పైర్లుపోయి, పశుగ్రాసం, తిండిగింజలు లేక వ్యవసాయదారులుపడేబాధ మెట్టగ్రామాలలో చూడలేము. వర్షం సరిగా కురిసి ఇది 11 వ మాసం. పశువులకు మేత లేదు. అప్పుచేసి వ్యవసాయం సాగించి పైర్లు ఎండిపోతుంటే మండుతున్న ఆశాశమునుజూచి రైతులు భయార్తులై యున్నారు. గతసంవత్సరంపైర్లుపోయిన ప్రాంతాలకయినా సిస్తుతిమిషన్ ప్రకటించకపోవడం అన్యాయం. ఇంతకాలం లేకుండాయుండి ఇకవర్షం కురిసినా దాని ప్రయోజన మేమిటో రైతులు యూహించ లేకుండా యున్నారు

ఇట్టి దురవస్థలతో బాధపడుతున్న మెట్టప్రాంతములను సహితం డెల్టా ప్రాంతములతో సమానముజేసి నీటి తీరువను 50 వంతులు పెంచడం గోరుచుట్టుపై రోకటిపోటుకాదా?

నాటుకొనునైన నాకాలంలో నీరు రాని చెరువులక్రింది భూములు, పైర్లు నాట్లుపడ్డాక కలుపుతీయను నీరులేక ఎండిపోయే చెరువులక్రింది భూములైన చెరువుఒకటికిరెండుసార్లునిండినా ఒక పైరు పండుతుందనే గ్యారంటిలేని చెరువులక్రింది భూములైన నీటి శిస్తును పెంచడం ఘోరమైన అన్యాయంకాదా?

ఎచ్చట ప్రాజెక్టులు అవసరమో, ఎచ్చట మైనరు ఇరిగేషన్ పనులు అవసరమో ఆలోచించక కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు ప్రాజెక్టుల ప్రస్తావించడం, తమ ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసంస్థిరంచడ



ఎసిసి సిమెంటు కంట్రోలు ధరకు కావలసినంత లభిస్తోంది!

పెర్మిట్లు కావాలన్న బాధ ఏమీ లేదు



20 సంచుల ఎ. సి. సి. సిమెంటుతో మీ స్థిరాస్తిలో చాల కాలము ఉండే పనులు ఎన్నో చేయగలరు.

ఉదాహరణకు:

20 సంచుల ఎ.సి.సి. సిమెంటుతో అయే కొన్ని పనులు



3 గదుల యింటి నేలకు గచ్చు (650 చ॥అ॥) లేక

3 గదుల యింటి గోడలకు ప్లాస్టరు (1300 చ॥అ॥) లేక

50′ పొడవు, 8′ వెడల్పు, 3½″ మందములో కాలు వెళ్లటకు మార్గము లేక

45′ పొడవు, 4′8″ ఎత్తు ప్రహారీ గోడ లేక

6′ ఎత్తు, 4″ చదరముగా 135 అచ్చుపోసిన కంచె స్తంభములు లేక

వంటింటిని ఆధునికము చేయుటకు వండు కుండుకు తిన్నె, గోడలో అలమారులు, మురికినీరు పోయే ఒక కుండు, మొదలైనవి.



ఇంకా వివరములకు మరియు ఉచిత పారిభాషిక సలహాకు

యీ ఎడ్రసుకు వ్రాయండి:

కాంక్రీట్ అస్సోసియేషన్ ఆఫ్ ఇండియా, 9, మౌంట్ రోడ్, మద్రాసు.

అస్సోసియేటెడ్ సిమెంట్ కం. లి.

సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

ఎసిసి సిమెంట్

—స్వాతంత్ర ఉద్యమపు ఒక తయారు

గొప్ప వేలం అమ్మకము

మూసా బిల్డింగ్, ఆబిడ్ రోడ్ నందు

1958 అక్టోబర్ 12 వ తేదీ ఆదివారము

హైద్రాబాద్ ప్రముఖ నవాబులు సంపాదించిన మహత్తర వస్తువులు, క్యూరీలు, పాతకైనా మారబుల్ విగ్రహములు కంచు విగ్రహములు, ఇంగ్లీష్ కాకరి, కట్లరి. గాజు సామగ్రి, ఇ. వి. వేర్, పర్షియన్ ఇంగ్లీష్ కార్పెట్లు, పెయింటింగులు, పియానో, సేఫ్‌లు, పెడస్టల్ పంఖాలు మరియు అనేక రకముల విలువగల వస్తువులు, డ్రాయింగ్, డైనింగ్ మరియు బెడ్‌రూములకు తగిన ఉత్తమ ఫర్నీచర్.

అక్టోబర్ 10 వ తేదీనుండి తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా అండ్ సన్స్,

మూసాబిల్డింగ్, ఆబిడ్ రోడ్, ఫోన్. నెం. 4849.

మహత్తరమైన 7 వ సంయుక్త వారము

ఆదర్శలోక్ సమర్పించు

"తీర్థయాత్ర"

(సతీ పూర్ణమాసి పవిత్ర గాథ)

తా॥ మహిపాల్, జైమాల, హీరాలాల్.

(ఇండియాలోని 300 పుణ్యస్థలాలు గేవాకలర్‌లో చూపబడును)

ప్యాలెస్ - హైద్రాబాద్.

10-10-58 నుండి మినర్వా సికింద్రాబాద్.

(Trupix) (ప్రికాస్ పిక్చర్స్ విడుదల)

ఇంపైన 8 వ సంయుక్త వారం

పుష్పపిక్చర్స్ వారి,

* ఘర్ సంసార్ *

తా: నర్గిస్, బాల్‌రాజ్ సహానీ, రాజేంద్రకుమార్.

అశోక్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

(Trupix) విజయ రిలీజ్.

కేవలంజయంతులకన్నా గాంధీ సిద్ధాంతాలు అమలు పరచాలి

శ్రీ సి. పి. తిమ్మారెడ్డి ప్రసంగం

[మ. వి.]

ఆళ్లగడ్డ, అక్టోబరు 6

"మహాత్మాగాంధీజీ యుగపురుషులు కాబట్టి భారతదేశానికి అహింసాత్మకంగా స్వాతంత్ర్యము వచ్చింది:" అని శంకరానందాశ్రమములో కాలూకా కాంగ్రెసువారు మహాత్మాగాంధి జయంత్యుత్సవాలు ఏర్పాటు చేసిన సందర్భంలో శాసన సభ్యులు శ్రీ సి. పి. తిమ్మారెడ్డిగారు ఉపన్యసించారు.

ఈ సమావేశానికి శ్రీసి-పి- తిమ్మారెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆయన యింకా యిలా అన్నారు.

"మహాత్ములు జన్మించేది మంచికోసమేకాని వారు ఎక్కడైతే జన్మించుతారో అక్కడే దుర్మార్గము వుంటుంది. అందుచే ఆమహాత్ములవల్ల దేశం బాగుపడుతుంది ఏసుక్రీస్తు మహమ్మదు ప్రవక్తలవల్లనే ఈనాడు భక్తివిశ్వాసాలు వున్నాయి కేవలం జన్మదినోత్సవాలు జరుపడముకంటే వారి సిద్ధాంతాలు, ఆదేశాలను, అమలు పరచి ప్రజాసేవకు సద్వినియోగపరిస్తే మహాత్ముల ఆశయాలు నెరవేరడమేగాక, వారికి ఆత్మశాంతి కలుగుతుంది. ప్రతివారు మహాత్ముల పేర్లతో ప్రచారంచేస్తూ, మరియు విమర్శనలు చేస్తూ ప్రజల్నిమభ్యపెట్టి మహాత్ముల నిర్మాణ కార్యక్రమాన్నిమంట గలుపుతారు.

మహాత్మాగాంధీ జీవితం మనమొక సారి పరిశీలించితే వారు నిరాడంబర జీవితము, నిష్పాక్షికమైన, నిష్కలంకమైన బుద్ధితో నిర్భయంగా నెరవేర్చేవారు. కాబట్టి ప్రపంచంలో మహాత్ముని పేరు గొప్పగా చెప్పుకోవడమేగాక పూజిస్తూ వున్నారు.

తర్వాత "పాదయాత్రను" ప్రారంభిస్తూ యిలా అన్నారు.

"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఆదేశానుసారం ఈ రోజునుండి మన తాలూకాలో కాంగ్రెసు కార్యకర్తలు పాదయాత్ర చేస్తున్నారు. దానివల్ల ప్రతి పల్లె జీవితము స్వయంగా తెలుసుకోవడమేగాక గాంధీజీ నిర్మాణ కార్యక్రమాన్ని అమలు పరుస్తూ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికాభివృద్ధిని గురించి ప్రచారం చేయవచ్చును. యింకా తదితర ముఖ్య విషయాలను గురించి మాట్లాడాడు.

ఉదయం తాలూకా ఆఫీసునుండి స్థానిక పాఠశాలలోని బాలబాలికలు, పురప్రముఖులు సాంఘిక విద్యాప్రచారకులు శ్రీ వి. నరసింహారెడ్డిగారి కృషిఫలితంగా తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు బ్రహ్మాండమైన ఊరేగింపుతో జయజయ నినాదాలతో రిజిస్ట్రేషన్ క్లబ్‌దగ్గరికి వెళ్ళి కాంగ్రెసు పతాక ప్రతిష్ఠ తాలూకా కాంగ్రెసు సంఘ అధ్యక్షులు డాక్టరు పి పుల్లారెడ్డిగారు చేశారు. బాలబాలికలకు మిఠాయిని పంచిపెట్టారు.

తాలూకా ఆఫీసువారు ఏర్పాటు చేసిన మద్యపాన నిషేధ సంఘంలో శ్రీసి-పి- తిమ్మారెడ్డిగారు (ఎం ఎల్. ఏ) ఉపన్యసిస్తూ ఈ మద్యపాన నిషేధానికి ప్రజల సలహాలు అవసరమనియు దానివల్ల కలిగే లాభాలను కూడా వివరీకరించారు. తాలూకా కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ డాక్టరు పి. పుల్లారెడ్డిగారు మద్యపాన నిషేధమును విమర్శిస్తూ ఈనిషేధము వల్ల ప్రజలు బాగుపడలేదని కూడా విమర్శించారు. .....

హిమాలయప్రాంతంలో భారత వైమానిక దళం పాదయాత్ర

కేదారనాథ్, బదరీనాథ్‌ల సందర్శన

న్యూఢిల్లీ, అక్టో 6

బదరీనాథ్, కేదారనాథ్‌ల సందర్శనకు భారత వైమానిక దళం పాదయాత్రా సంఘం యేర్పాటుచేసిన రెండు వారాలయాత్ర సుగమంగా సాగుతోందని ఆ బృందం నాయకుడు ఎస్. ఎన్. గోయెల్ వద్దనుంచి వచ్చిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

వర్షాకాలం ముగిసిన తరువాత ఈ సంఘం యేర్పాటుచేసిన తొలి పాదయాత్ర యిదే ఇంతవరకూ మే,జూన్ నెలలలోనే వార్షిక పాదయాత్రలను యేర్పాటు చేసేవారు.

ఈ బృందంలోని యితర సభ్యులు వీరు ఫ్లయింగ్ ఆఫీసరు టి. కె. శర్మ, శ్రీ పి-ఎస్ నిశోలే.

కేంద్రపరిపాలిత ప్రాంతాల అభివృద్ధి

వ్యయం హెచ్చింపు

న్యూఢిల్లీ, అక్టో 6

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఢిల్లీ. హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపురా— ఈ కేంద్ర పరిపాలిత ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు మూడు రెట్లు పెరిగాయి.

ప్రథమ ప్రణాళికలో ఈ నాలుగు కేంద్ర పరిపాలిత ప్రాంతాలకు1,690.8 లక్షలు కేటాయించబడింది ద్వితీయ ప్రణాళికలో 4,641,7 లక్షలు కేటాయించబడింది. అయితే హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపురాల స్థానిక ఆదాయం వాటి వ్యయంలో నూరింట 25 వంతులుకూడా లేదు.

కేంద్ర పరిపాలిత ప్రాంతాలు దేశంలోని యితర అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సరితూగడానికి వీలుగా వాటికి పెద్ద ఎత్తున విరాళాలు యివ్వబడుతున్నాయి.

కేంద్ర పరిపాలిత ప్రాంతాల పరిపాలనా బాధ్యత పార్లమెంటుది. దేశీయాంగ మంత్రిద్వారా పార్లమెంటు ఈ ప్రాంతాలను పరిపాలిస్తుంది. ప్రతి ప్రాంతానికి పార్లమెంటు సభ్యులతోను మరికొందరితోను కూడిన సలహా సంఘం ఒకటి ఉంటుంది. ఈ సంఘం, పరిపాలనా విధానాలను గురించిచట్టాలను గురించి బడ్జెటును గురించి దేశీయాంగ మంత్రికి సలహాయిస్తూ ఉంటుంది. పార్లమెంటులో ఈ ప్రాంతాలకు విస్తృత ప్రాతినిధ్యం ఉంది.

—....

ఉత్తరప్రదేశ్‌లో జనసంఘ ఆందోళన

కార్యవర్గ సభ్యుల విడుదలపై విరమణ

లక్నో, అక్టోబరు 6

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఆహార విధానంపట్ల అసమ్మతిని తెల్పుతూ ఆ రాష్ట్ర జనసంఘం నడుపుతున్న ఉద్యమాన్ని ఉపసంహరించుకొనుటకు నిర్ణయం తీసుకొనబడినది. ఈ ఉపసంహరణకు కారణం యు. ప్రభుత్వం అరెస్టు చేసిన 16గురు జనసంఘ కార్యవర్గ సభ్యుల విడుదల చేసినది.

కంటోన్మెంటు టీచర్ల గృహభత్యం సమస్య

ఆర్థికమంత్రి వద్దకు రాయబారం వెళ్ళాలని నిర్ణయం

సికింద్రాబాదు, అక్టోబరు 6

బొలారం ప్రభుత్వోన్నత పాఠశాలలో సమావేశమైన హైదరాబాదు జిల్లా ప్రభుత్వోపాధ్యాయ సంఘ కార్యనిర్వాహక వర్గం జిల్లాలోని ఉపాధ్యాయుల పరిస్థితులను సమగ్రముగ చర్చించి తీర్మానములు కావించింది. సమావేశమునకు జిల్లాశాఖాధ్యక్షులు శ్రీ పి వి. రామకృష్ణారావు అధ్యక్షత వహించారు. మొదటి తీర్మానములో కంటోన్మెంటు టీచర్లకు గృహభత్యమును ప్రభుత్వము నిలిపివేయుట పట్ల తీవ్ర అసమ్మతి తెలుపబడి ఆర్థిక శాఖామంత్రి వద్దకు రాయబారము నంపుటకు నిశ్చయింపబడింది. జిల్లాల గ్రామప్రాంతములలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు గృహ సౌకర్యము కలుగచేయబడవలెననీ, వివిధ అసౌకర్యములకు గురిఅవుతున్నందున వారికి ప్రత్యామ్నాయ భత్యము ఒసంగబడవలెననీ కూడా తీర్మానించబడినది దినదినము అవసర వస్తువుల ధరల పెరుగుదల దృష్ట్యా ప్రభుత్వము ధరలను వెంటనే అదుపులోనికి తీసికొనిరావలెననీ లేకున్న ప్రభుత్వమే ధాన్యముల సరఫరా చేయింపవలెననీ మరోతీర్మానంలో సూచింపబడింది. నాల్గవ తీర్మానము ద్వారా జిల్లాలో చాలా తాలూకాల యందు ఉపాధ్యాయులకు నెలజీతములు సకాలమున ముట్టక పోవుటను సమావేశము గర్హించుచు హైదరాబాదు జిల్లా డిస్ట్రిక్టు ట్రెజరీ ఆఫీసు పనిని క్రమబద్ధము చేయవలెనని అభ్యర్థించబడింది "తాలూకా వారీ" ఉపాధ్యాయుల కష్టసుఖములను విచారించి విద్యాశాఖాధికారికి నివేదించుటకు జిల్లా విచారణా సంఘము నియమింపబడింది. ఉపాధ్యాయుల బోధనా స్థాయిని అభివృద్ధి చేయుటకు "సంచారక ఆదర్శ పాఠ ప్రదర్శన ఉపశాఖ" యేర్పాటుచేస్తూ కూడా తీర్మానించారు. తాలూకా కేంద్రములలో నాన్ మెట్రికులకు మెట్రికు తరగతులు యేర్పాటు చేయవలెనని కూడా కార్యనిర్వాహక వర్గము తీర్మానించింది. రాబోవు కార్యనిర్వాహక వర్గ సమావేశము నవంబరులో తాండూరులో జరుగుతుంది. (ప్రెవి)

.....

ఆకాశవాణి కర్ణాటక సంగీతం తుది పోటీలు

మద్రాసు కేంద్రంలో ప్రారంభం

మద్రాసు, అక్టోబరు 6

1959 ఆకాశవాణి సంగీత పోటీకి సంబంధించిన కర్ణాటక సంగీతంలోతుది పోటీలు ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో నేటినుండి 9 వ తేదీ గురువారం వరకూ జరుపబడుచున్న విమద్రాసులో ఆకాశవాణి కొత్త స్టూడియోలో ప్రతిరోజూ సాయంత్రం 3 గంటలకు యీ పోటీలు ప్రారంభమౌతాయి.

దక్షిణ ప్రాంతంలోని ఆకాశవాణి కేంద్రాలనుంచి వచ్చిన అభ్యర్థులకు తోడు. సెప్టెంబరు నెలలో ఆకాశవాణి బొంబాయి, కలకత్తా, ఢిల్లీ కేంద్రాలు కర్ణాటక సంగీతంలో నిర్వహించిన ప్రాథమిక పోటీలో నెగ్గిన అభ్యర్థులు కూడ మద్రాసులోని యీ తుది పోటీలతో పాల్గొంటారు.

ఆకాశవాణి వారు ప్రతి సంవత్సరం రేడియో సంగీత సమ్మేళన సందర్భంలో యీ సంగీత పోటీలు నిర్వహిస్తున్నారు. రేడియో సంగీత సమ్మేళనం యీ సంవత్సరం నవంబరు 2 వ తేదీ ఆదివారంనుంచి ప్రారంభమౌతుంది. .....

ప్రతి వెయ్యిమందికి ఒక సహకారసంఘం

నంది వెలుగులో ప్రసంగాలు

తెనాలి, అక్టోబరు 6

తెనాలి తాలూకా నంది వెలుగు గ్రామములో కనకదుర్గ విశాల పరపతి సహకార సంఘమునకు శ్రీ ఆలపాటి వెంకటామయ్య (ఎం-ఎల్-ఏ) సెప్టెంబరు 30 నాడు ప్రారంభోత్సవము గావించారు. శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

సహకార సంఘాలు, రైతులు, తదితర శ్రామిక జనులు అను అంశముపై శ్రీ వెంకటామయ్య మాట్లాడారు. శ్రీ సత్యనారాయణరావు మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థ బాగుపడాలంటే సహకారసంఘాలు ప్రతివెయ్యిమందికి ఒకటి చొప్పున ప్రారంభింపబడాలన్నారు. ప్రజాశక్తిని దిగ్విజయమొనర్చుటలో ప్రతిఒక్కటి ప్రభుత్వానికి తోడ్పడాలని ఆయన కోరారు. పెదరాపూరు మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాళ్ళపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ సహకారము—సామ్యము ఈనాడు గ్రామాలలో పూజ్యమైనందువల్లనే ఈర్ష్యలు,ద్వేషాలు, కొట్లాటలు విపరీతమైనదన్నారు.

జోగిపేట వర్తక సంఘం

జోగిపేట, అక్టోబరు 6

"జోగిపేట వర్తకసంఘం ప్రభుత్వమును ఒక తీర్మానంద్వారా వ్యాపార ధాన్యములకు మూలాధారము వ్యవసాయమని, వ్యవసాయమునకు మూలాధారము ఎద్దు, వీనికి మూలాధారమైనది గోమాత కావున గోవు సర్వమానవులకు పూజనీయమైనందున గోవధను తక్షణమే నిషేధించవలెనని కోరినది.

రేడియో

హైద్రాబాద్- ఎ

బుధవారం, అక్టోబర్ 8

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (రి), 6-35 కార్యక్రమ వివరణ (తెలుగు, ఉర్దూ). 6 40 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), -00హైద్రాబాద్ బి వలె, 7-45 కర్ణాటక సంగీత శిక్షణ (సీనియర్లకు),8-0(హైద్రాబాద్ బి వలె 8-15 హిం-వా, 8-30సంగీత శిక్షణ (హిందూస్థానీ)8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 సుగమ్ సంగీత (ఎ-రి) 1-00 హైదరాబాద్ బి వలె. 1-50 హైద్రాబాద్ బి వలె, 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10ఉ-వా, 2-20 శాస్త్రీయ సంగీత్ (రి), 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైద్రాబాద్ బి వలె, 6-15 సాంస్కృతిక కార్యక్రమం (ఉర్దూ) 7-00 హైద్రాబాద్ బి వలె, 7-15 సుళభ హిందీ కార్యక్రమం 7-30 హైదరాబాద్ బి వలె 7-45 పోటీ ఆటల సమీక్ష (ఉర్దూ), 7-50 విరామ సంగీతం(రి),8-00 హైదరాబాద్ బి వలె 8-30 రాష్ట్రాభివృద్ధి (ఆంగ్లంలో చర్చ) 8 50 సుగమ్ సంగీత్ (ఎ-రి) 9-00 హైద్రాబాద్ బి వలె, 9-15 ఉ-వా 9-30 ఎమ్ సీతారామానుజాచారి 10-00 జె: ఎమ్ డొమింగో: వయొలిన్ 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాదు— ఎ వలె, 7-00 తె-వా. 7-15 ఎమ్. సీతారామానుజాచారి 7-45 హైద్రాబాద్ ఎ వలె, 8-00 అం-వా, 8-15 హైద్రాబాదు ఎ వలె, 8-30 హైద్రాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

31 86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 రంగవల్లి 1-30 లయవిన్యాసమ్ 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ ఎ వలె, 2-10 లలిత సంగీత్ (ఎ-రి) 2-20 హైద్రాబాదు- ఎ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు- ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామసీమ 7-30 లోకభ్రమణము (మద్రాస్‌నుండి రిలే) 7-40 విరామ సంగీతం 7-45 హైద్రాబాద్ ఎ వలె 8-00 సూదంటురాయి నాటిక 8-30 హైద్రాబాద్ ఎ వలె 9-00 అం-వా, 9-15 లలిత్ సంగీత్ (ఎ రి). 9-30 హైద్రాబాద్ ఎ వలె 10-00 హైద్రాబాద్ ఎ వలె. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357 1 మీటర్లు 840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసారవిశేషాలు, 6-40 భక్తిరంజని: తరంగాలు నిలయ విద్యాంసులు 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ బి వలె 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 లలిత సంగీతం (రి), 1-30 కౌ సుప్రభాత్యం: వీణ (రి), 1-40 హిం—వా, 1-50 తె—వా, 2-00 మద్దులపల్లి నట్నీనరసింహశాస్త్రి 2-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము (మద్రాసునుండి రిలే) 7-40 ఫిల్ము సంగీతం (రి), 8-00 సూదంటరాయి నాటిక(హైద్రాబాద్ నుండి రిలే) 8-30 జాతీయ కార్యక్రమం 8-50 రవిశంకర్: సితార్ (రి), 9-00 అం-వా 9-15 ఎ ఐ ఆర్ వాద్య బృందం 9-30 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి సీతాపతే—ఖమాస్ (ఆది) త్యాగరాజు 10-00 క్లారినెట్: నిలయ విద్యాంసుడు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నేటిరాత్రి నేటిరాత్రి

ఫిల్మిస్థాన్ వారి

హం భి- కుచ్- కమ్- నహీ

తా॥ అమిత, రంజన్, సుమిత్ర, మంజు, రాజ్‌కిషోర్.

దిల్‌షాద్ & అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు; 6-30 మరియు 9-30 గం॥

(CIMA) ఫిల్మిస్థాన్ రిలీజ్.

అక్టోబర్ 10 వ తేదీ విడుదల.

మీ హృదయములు కరగించు, ఉత్తమ కథావస్తువు.

అనుపమా వారి

* అత్తా ఒక ఇంటి కోడలే *

(తెలుగు)

తా॥ జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్ళు, గిరిజ, హేమలత, ప్రమీల, సూర్యకాంతం, కనకం, చదలవాడ.

దర్శకత్వం: తిలక్.

ఒకే పర్యాయం:

సాగర్ చిత్రా ? ? ?

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

[Cima] పూర్ణా విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

వినోద ప్రొడక్షన్స్

* మహాదేవి * (తెలుగు)

తా: సావిత్రి, ఎమ్. ఎన్. రాజం, చంద్రబాబు.

రహత్‌మహల్ ముషీరాబాద్.

నేడు 2 ఆటలు:— 6-00 మరియు 9-30 గం॥

మరియు భారత్ టాకీస్ భువనగిరి.

[Cima] పూర్ణా విడుదల

నేటిరాత్రి నేటిరాత్రి

భారతదేశము గర్వించగల స్త్రీ శక్తి, కీర్తి.

మీ కుటుంబములకు అద్భుతమయిన ఆకర్షణ.

పద్మినీ పిక్చర్స్ (మద్రాస్)

సుహాగ్

(నృత్యములు గేవాకలర్‌లో గలవు)

తా॥ టి. రాజకుమారి, జమున, శివాజీ గణేశన్.

లిబర్టి & యాకుత్‌మహల్

హైద్రాబాద్. (బషీర్‌బాగ్) హైద్రాబాదు (యాకుత్‌పుర).

నేడు 2 ఆటలు:- 6-30, మరియు 9-30 గం॥

(Cima) చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

అమెరికాకు టస్సర్ సిల్క్ బట్టి ఎగుమతి

అధికం చేసేందుకు కృషి: ఉత్పత్తిని పెంపొందించే అవకాశాల పరిశీలన

హైద్రాబాద్, అక్టోబర్ 6

అమెరికాకు భారత టస్సర్ సిల్కు బట్టి ఎగుమతిని పెంపొందించడానికి నియమించబడిన స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎ-ఆర్-తకియార్ నవంబరు ఆఖరివారంలో యీ వస్త్రోత్పత్తిని అధికంచేసే అవకాశాల్ని పరిశీలిస్తారు. కరీంనగరం, వరంగల్, తూర్పుగోదావరి జిల్లాలలో టస్సర్ సిల్కుబట్టబాగా ఉత్పత్తి అవుతున్నది.

శ్రీతకియార్ యిప్పటికి చాలా రాష్ట్రాలలో పర్యటించారు.

టస్సర్‌కు విదేశాలలో-ముఖ్యంగా అమెరికాలో-గిరాకీబాగా ఉన్నది. దీని ఎగుమతికి ఎదురయ్యే యిబ్బందుల్ని తొలగించిన తరువాతయిప్పుడు దీని ఎగుమతిని ఎక్కువచేసేవిషయమై తగుచర్యలు గైకొనబడుతున్నవి.

ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, బీహార్, మధ్యప్రదేశ్‌లనుండి అమెరికాకు టస్సర్ ఎగుమతి ప్రారంభమైనది.

మహాదేవపురం, వెంకటాపూర్, వెంకటాపురంల్లో యీపరిశ్రమను అధికంచేయడానికి లక్ష రూపాయల ఖర్చుతో ఒక పథకాన్ని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమలశాఖ పరిశీలిస్తున్నది.

ఇటీవలి ఇండో-అమెరికా వ్యాపార ఒప్పందంలో టస్సర్ ఎగుమతికి కూడా అవకాశం కల్పించబడింది.

సెంట్రల్ సిల్కు బోర్డు రేపు నిల్లాంగ్‌లో సమావేశమై యీపరిశ్రమ విషయమై పరిశీలన జరుపుతుంది. 1959-60 సంవత్సరానికి దీని అభివృద్ధికి రు. 7 లక్షలు కావాలని ఆంధ్రప్రదేశ్ కోరింది. (యు.పి ఐ.)

కామారెడ్డి మండలి కాంగ్రెసు కమిటీ

హైదరాబాద్, అక్టో 6

కామారెడ్డి మండలి కాంగ్రెసు కమిటీకి జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడుగా శ్రీ కె-గోపాలరావు బస్వాపూర్, ఉపాధ్యక్షుడుగా శ్రీ జి-వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె-వరసింహారావు, కోశ్యులుగా శ్రీయుతులు ఆర్-దేవిచంద్, పటేల్ రాజయ్య, గోపాలకృష్ణమాచారి, కె-దేవరెడ్డి ఎన్నుకోబడినారు.

.....

సదాశివపేటలో హర్తాళం

సదాశివపేట, అక్టోబర్ 6

ఆంధ్ర ప్రదేశ్‌లో గోవధనిషేధమునకు సానుభూతి పూర్వకంగా సదాశివపేట పౌరులు తమ అసమ్మతి తెల్పుతూ సంపూర్ణ హర్తాళమును జరిపిరి. ఒక్కడుకాణమైనను తెరువబడలేదు. హోటళ్ళు, మిల్లులు, స్కూళ్ళుమూయబడినవి. గొప్ప ఊరేగింపు తీయుటకు ప్రజలు దుర్గాలయమువద్దకు మిగూడిరి. శ్రీ రాంచంద్రవీర్ నిరశనవ్రతమును విరమించివారని ప్రజలుతెలుసుకొని సంతసించిరి. శ్రీ బసవేశ్వర మందిరములో బహిరంగసభ జరుపబడి యీ క్రింది తీర్మానము యేకగ్రీవముగా ఆమోదించిరి:

1. ప్రభుత్వమువారు గోవధనిషేధ శాసనమును శీఘ్రముగా తేవలెను. మిస్వామిజీని నిరశన వ్రతమును విరమింపచేయించినందుకు శ్రీ పి.రంగారెడ్డిగారికి ధన్యవాదములు తెలుపుచు వారు తమ వాగ్దానమును పూర్తిచేయవలెనని కోరబడినది.

గాంధి జయంతి సందర్భాన గోవధ

నిషేధానికి అభ్యర్థన

జోగిపేట, అక్టో 6

జోగిపేటలో ది 2-10-58 నాడు శ్రీ మనుసానిపల్లి విశ్వనాథంగారి దుకాణం ఆవరణలో శ్రీ చింతల గురుచరణంగారి అధ్యక్షతన గాంధి జయంతి జరుపబడి చట్టరీత్యా గోవధ నిషేధం జరుపవలెనని ప్రభుత్వంవారిని కోరవైనది. సమావేశములో శ్రీ జి. సంగమేశ్వర్‌గారు గాంధీజీ సిద్ధాంతములు వారి హరిజనసేవ, గోరక్షా శ్రద్ధ, ఖద్దరు, శాంతి సత్య అహింసలపై నిగాఢ విశ్వాసముల వివరించుతు జాతిభేదమువలనే మనదేశము బానిసగా మారినదని ఇంకను నేటికిని ఈ జాతిభేద విశ్వాసము మనల నావరించినదని చట్టరీత్యా గోహత్యా నిషేధం, జాతికుల భేద నిర్మూలన జరుగవలెనని తెలిపిరి. శ్రీ వి. లక్ష్మణ్ ప్రసాద్‌గారు గాంధీజీ జీవిత చరిత్రలోని ఘట్టములను వివరించిరి. శ్రీ బన్నమాణయ్య ఎం-ఎల్-ఎ గారు భారత దేశ గత చరిత్రనుగూర్చిమాట్లాడుతూ అక్బర్ పాదుషా కాలములోగూడ గోవధ నిషేధం వుండెనని నేడు గాంధీజీ అడుగుజాడలలో నడచుచున్న నాయకుల అధికారంలోఉన్న ఈ ప్రభుత్వం గాంధీజీకి ప్రియతమైన గోమాత హత్యను నేటికిని నిషేధింపలేకపోయినారని అన్నారు ఇయ్యది దేశానికి కళంకము గొప్ప మెజారిటీగల దేశప్రజలు కోరుచున్న గోవధ నిషేధం విషయంలో సెలెక్టు కమిటీ జాప్యం చేయడం పరిజ్ఞ విచారముకు కారణమవుచున్నది. ఓటిచ్చిన ప్రజల యభిప్రాయమునే ప్రభుత్వం తృణీకరించుట ఏటికి ఎదురీదినట్లనిరి గాంధీజీకి ఆత్మశాంతికలుగాలంటే గోవధ నిషేధం జరిగితీరాలి ఇందులో ఏ మాత్రం ఆలస్యం జరిగినా ప్రజలు సత్యాగ్రహంకైనారే సిద్ధపడాలని కోరారు. తర్వాత ఇదే సమావేశంలో గోవధ నిషేధం చట్టరీత్యా అమలు జరుపవలెనని తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడినది. ఈ సమావేశం శ్రీ యల్. ప్రసాద్‌గారి వందే మాతర గీతంతో ఆరంభమై రఘుపతి రాఘవ రాజారాం గీతంతో ముగిసినది. (స్వ-వి) .....

యువజన కాంగ్రెస్ ఎన్నికలు

వేములవాడ, అక్టోబరు 6

వేములవాడ యువజనకాంగ్రెస్‌కు ప్రధాన కార్యదర్శిగా శ్రీ చింతశంకరయ్యగారు కార్యదర్శిగా శ్రీ ఎల్. నరసింహులు యాదవ్‌గారు తాలూకా డెలిగేట్‌గా శ్రీ యన్. కె. గోవర్ధన్ యాదవ్‌గారు కోశాధిపతిగా యం. లక్ష్మీరాజంగారు ఎన్నుకోబడినారు. ....—

హ్యావసాయక రంగంలో విద్యుచ్ఛక్తి వినియోగం

బత్తులపల్లిలో మంత్రి శ్రీ జె. వి. అభిభాషణ

అనంతపురం, అక్టో 6

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు శ్రీ జె వి. నంజింగరావు అనంతపురంజిల్లా బత్తులపల్లి గ్రామంలో సెప్టెంబరు ఆఖరు వారంలో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ పథకంమీద రూ 1 లక్ష 83 వేలు ఖర్చుఅయింది బత్తులపల్లి, గొట్లూరు, పొట్లమర్రి గ్రామాలకు దీనిక్రింద విద్యుచ్ఛక్తి సప్లయి జరుగుతుంది.

సభకు అధ్యక్షత వహించిన శాసనసభ్యులు శ్రీ పి రామాచారి విద్యుచ్ఛక్తిని వ్యవసాయ ప్రయోజనాలకు విరివిగా వినియోగించుకోవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ జె. వి. ప్రసంగిస్తూ ఏ రాష్ట్రి అభ్యుదయమైనా చాలా వరకు విద్యుచ్ఛక్తి మీదనే ఆధారపడివున్నదన్నారు. తక్కువ ఖర్చుతో, విద్యుచ్ఛక్తిని, వ్యవసాయ, కుటీర పరిశ్రమల రంగములలో ప్రయోజనాత్మకంగా ఉపయోగించుకోవచ్చునని ఆయన సూచించారు.

అనంతపురం జిల్లాలోని మడకశిర లో 8 పారిశ్రామిక సంస్థలు, 6 వ్యావసాయక తోటశాలు, 280 ఇండ్లకు, 200 వీధిదీపాలకు రు. 2,55,600ల ఖర్చుతో విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు ప్రభుత్వం మంజూరు ఇచ్చింది కూడా.

మానుకోటకు నల్లాల సౌకర్యం

దగ్గర్లోఉన్న పాఠశాలనదినుండి వీలుంటుందని ఒక సూచన

మానుకోట, అక్టో 6

దాదాపు 20 వేల జనాభా కలిగి 4 వేల యిండ్లుగల మానుకోటలో నేటి వరకు మంచినీటి సౌకర్యంలేదు. విజ్ఞప్తులు, దీర్ఘకాల ప్రయత్నాల ఫలితంగా ఎట్టకేలకు విద్యుత్ దీపాల ఏర్పాటు జరిగినది. కాని ప్రజానీకానికి నిత్యజీవితంలో అత్యవసరంగా అవసరమైనట్టి నీటి సౌకర్యము విషయంలో మాత్రం యింతవరకు ఎలాంటి శ్రద్ధ గైకొనబడుటలేదు మానుకోటలో మంచినీటి బావులు రెండు మూడు మాత్రమే కలవు. మిగతావి వుప్పునీటి బావులు. ఎండాకాలంలో యీ బావులలో 20 శాతం ఎండిపోతాయి.

బావులు 1న్నర మైలు దూరంలోవేడన్న జీవనది "పాఠాల" నుండి తక్కువ ఖర్చుతో మంచినీటి సౌకర్యం ఏర్పాటుజరిగే అవకాశంఉంది. కావున అధికారులు, ప్రభుత్వం తక్షణం మానుకోటలో నీటి కుళాయిల ఏర్పాట్లకై శ్రద్ధగైకొనాలని కోరబడుతున్నది. (ఒ-వి)

...—

నాయకత్వాభావరాలు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

లైసెన్స్ నెం. 4941

హైదరాబాదు, అక్టోబరు 6

20 - సేర్లు	పల్లా ఒక్కంటికి
కొడ్డుబియ్యం	55-0-0 58 9-0
నెంబర్లు	58 8-0 67-8-0
సాంబర్లు	63-8-0 70-0-0
మాకులు	34-0-0 50-0-0
వరంగల్ సాం॥	69 0-0 72-0-0
కందులు పెద్దవి	63-0-0 64-0-0
కందులు చిన్నవి	55-0-0 60-0-0
మినుములు	49-0-0 50-0-0
పెసగలు	54-0-0 58-0-0
శెల్లం	46-0-0 52-0-0
పెసట్లు కొ॥	51-12-0 60-0-0
శెల్లకొన్నలు	43-0-0 43-0-0
పప్పు కొన్నలు	69-0-0 89-8-0
మిరపకాయలు	170-0-0 200-0-0
పసుపు	54-0-0 58-0-0
పుల్లిగడ్డ కొ॥	18-0-0 28-0-0
చింతపండు కొ॥	62-0-0 73 0-0
నల్లపులువలు	65-4-0
తెల్లనువ్వులు	100-0-0 105-0-0
సజ్జలు	39-0-0 40-0-0
కొథమ్ శక్కర (సం॥13)	105-8-0
పెద్దకందిపప్పు	80-0-0 85-0-0
చిన్నకందిపప్పు	75-0-0 78-0-0
పెసగపప్పు	68-0-0 71-0-0
పెసరపప్పు	75-0-0 85-0-0
మినుపపప్పు	65-0-0 70-0-0
లంకపిండి	71-8 0
ఆముదాలు	61-14-0
యేర్రనువ్వులు	93-4-0
యిలాతికాయచిన్న	47-0-0 57-0-0
12 తెర్ల మణుగు	
అల్లం	7 0-0 8-0-0
యెల్లిగడ్డ	11-0-0 18 8 0
ఇల్కుమాపె	18-0-0
అలుగడ్డలు	5-0-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

ప్రముఖ అమెరికా సంగీత విద్వాంసుడు జాక్ టీ గార్డెన్ పరికొత్తసోలో వాద్యాన్ని తయారు చేశాడు.

సిబాద్‌లో మంచి నీరు చాలక

ప్రజల యిబ్బందులు

'పదయాత్ర' జరిపిన పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి వివరణ

హైద్రాబాద్, అక్టో 6

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి నేడు సికింద్రాబాద్‌లోని చిలకలగూడ మండలి కాంగ్రెసు కమిటీ ప్రాంతంలోని "పదయాత్ర" దళానికి నాయకత్వం వహించారు. ఆయనతో సహకార మంత్రి శ్రీ మెహిదీనవాజ్ జంగ్, కేంద్ర రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ "పదయాత్ర"లో పాల్గొన్నారు.

శ్రీ మెహిదీనవాజ్ జంగ్ చిలకలగూడ మండల కాంగ్రెసు కమిటీ కార్యాలయంలో పతాకాన్ని ఎగురవేసి వందనాన్ని స్వీకరించారు.

వారు ఆరుమైళ్ళదూరం నడచి ప్రతి వీధిలోనూ చాల మంది ప్రజల్నికలుసుకొన్నారు. ప్రజలు స్థానిక అవసరాల్ని వివరిస్తూ మెమోరాండాలు సమర్పించారు.

మంచినీటి కొరత

ప్రజలకు సరిగామంచినీరు సరఫరా కావడం లేదనీ, చాల చోట్ల పైపుల నుండి చాల సన్నటిధార పడుతుందనీ శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు. ప్రతి నీటికొళాయివద్దా అనేకమంది స్త్రీలు నిలబడి తమపాత్రలు ఎప్పుడు నిండుతాయా అని ఎదురు చూస్తుండటం చూశాననికూడా శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఇంకా వీధి దీపాల ఏర్పాటు, డ్రెయినేజి అభివృద్ధి, రోడ్ల మరమ్మతులను గురించికూడ ప్రజలు విన్నవించుకొన్నారు.

శ్రీ రంగారెడ్డి ప్రభృతులు వివిధ మురికి పేటల్ని కూడ సందర్శించి వీరలకు గృహవసతి కాలనీలను నెలకొల్పే ప్రశ్నల్ని పరిశీలించారు. మురికిపేటల ప్రాంతాలలో పాలసరఫరా కేంద్రాల్ని ప్రారంభించాలని నిర్ణయించబడింది.

డి. సి. సి. కి ఉద్బోధ

శ్రీ రంగారెడ్డి సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెసు కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయా అధికారుల్ని కలసి యీ యిబ్బందుల్ని తొలగించాలనీ యీ విషయమై డి. సి. సి. ఏమి చేసింది ప్రజలకు చెప్పాలనీ ఉద్బోధించారు. రాష్ట్ర స్థాయిలోని అంశాల్ని పి సి సి కి తెలియజేయాలనీ, అప్పుడు పి. సి సి. ఆ సమస్యల్ని ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తుందనీ కూడ శ్రీ రంగారెడ్డి వారికిచెప్పారు

పాదయాత్ర "పదయాత్ర"ముగియడంతో అక్టోబర్ 8వతేదీన డి సి సి ఒకబహిరంగసభనుఏర్పాటుచేస్తున్నది అందు శ్రీ రంగారెడ్డి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రభృతులు ప్రసంగిస్తారు. (యు పి ఐ.)

జైగణేశ్ బుర్రకథ దళం వారికి సన్మానం

విశాఖపురం, అక్టోబర్ 6

29-9-58 రాత్రి 9 గంటలకు "విశాఖపురం, జైగణేశ్ బుర్రకథ దళం" వారిని సన్మానించుటకు బహిరంగసభ జరిగెను.

సభకు శ్రీ యం. భావనారాయణ అధ్యక్షత వహించారు. సూర్యహాస్య భూషణ శ్రీ పి. రాజును, శ్రీ సి. హెచ్. వీరాజును. "సువర్ణ పతకముల "తోనూ అలంకరించారు." పాదుకా పట్టాభిషేక బుర్రకథ రచయిత శ్రీ గుండారపు రామంను నూతన వస్త్ర శాలువాలతో సత్కరించారు.

అనంతరం "పాదుకా పట్టాభిషేకం" బుర్రకథ చెప్పబడింది

తాటిబెల్లం సొసైటీలను నీరా సొసైటీలుగా మార్చాలి

పశ్చిమ గోదావరి జిల్లా గీత పారిశ్రామిక మహాసభ అభ్యర్థన

తాడేపల్లిగూడెం, అక్టో 6

1958 సెప్టెంబరు 28వ తేదిన పెంటపాడు - పైస్టూలు భవనంలో జిల్లా గీత పారిశ్రామిక మహాసభ జరిగింది. జిల్లాలోని వివిధ తాలూకాల నుండి వెయ్యిమందికి పైగా ప్రతినిధులు హాజరైనారు. మహాసభకు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. సర్దార్ గౌతులచ్చన్న (ఎం. ఎల్. ఏ) సభాప్రారంభం చేశారు. శ్రీ యుతులు ఉరిపి రామయ్య, కొనగళ్ళ గణపతి, కట్టా సుబ్బారావు, బండారు గోపాలరావు, దాసప్పరిష్టమ్మ నవుడూరి ముసలయ్య, కోడూరు రామరాయ వర్మగారలు సభలో ఉపన్యసించారు.

ఈదిగువతీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

జిల్లాలో గల అన్ని తాటి బెల్లము సొసైటీలను నీరా మరియు ఊటబెల్లం సొసైటీలు గా మార్చవలసిందిగాను, జిల్లాలో సొసైటీలు లేని ప్రాంతాలకు వెంటనే సొసైటీలు మంజూరు చేయవలసిందిగాను. తాటి, ఈత చెట్లకు విధించ తలపెట్టిన చెట్టుపన్నునువిధించకుండునట్లును, గీత పనివారల బిడ్డలకు ఉచిత విద్య, పేదలగు గీత పారిశ్రామికులకు బంజరు భూములు, యిండ్ల స్థలాలు ఉచితంగా యిప్పించవలసినదిగాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరడమైనది

మహాసభలో యీ దిగువ కార్యవర్గమును ఎన్నుకున్నారు.

అధ్యక్షులు:- శ్రీ కట్టా సుబ్బారావు, ఉపాధ్యక్షులు:- శ్రీ నానబోయిన రామదాసు, ప్రధానకార్యదర్శి: శ్రీ వుర్రింకసీతారామయ్య, సహాయ కార్యదర్శి:- శ్రీ బొర్రా సుబ్బారావు. కోశాధికారి:- శ్రీ చేబోలు సుబ్బారావు. ఇంకాకొందరు సభ్యులు.

సభానంతరం శ్రీ ఎస్. వెంటయ్య అతిథులకు విందు చేశారు.

సెట్టు ప్రొపైయిటరు శ్రీ దేవరపల్లి సత్యనారాయణరావు సన్మానితులను, సభికులకు పరిచయంచేసి. సన్మానమునకు చేయూత నిచ్చిన వారలను అభినందించారు.

తదుపరి శ్రీ జి. రంగజీ, గాన కోకిల శ్రీ పి. రామానుజులను సువర్ణ ఘంటా కంకణంతో నూ, హాస్య భూషణ శ్రీ పి. రాజును, శ్రీ సి. హెచ్. వీరాజును. "సువర్ణ పతకముల "తోనూ అలంకరించారు." పాదుకా పట్టాభిషేక బుర్రకథ రచయిత శ్రీ గుండారపు రామంను నూతన వస్త్ర శాలువాలతో సత్కరించారు.

అనంతరం "పాదుకా పట్టాభిషేకం" బుర్రకథ చెప్పబడింది

బాపూజీ సిద్ధాంతాలే మానవజాతికి మహారక్ష

"గాంధీ గీత" కృతిని స్వీకరిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధ

అనంతపురం, అక్టో 6

అనంతపురం జిల్లా కాంగ్రెసు ఆధ్వర్యాన జరుపబడుతున్న గాంధీజయంతి సప్తాహంలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి "పూజ్యబాపూజీ ప్రబోధించిన సిద్ధాంతాలే యేనాటికైనా మానవజాతికి మహారక్ష" అని ఉద్ఘాటించారు.

శ్రీ గొట్టిపాటి సుబ్బారాయుడు రచించిన "గాంధీగీత" అనే కృతి శ్రీ నీలం సంజీవరెడ్డికి అంకితం ఇవ్వబడింది. కృతి స్వీకార మహోత్సవానికి శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ అధ్యక్షత వహించారు. శ్రీ కల్లూరి సుబ్బారావు రచయితను పరిచయం చేశారు.

కావ్యప్రాశస్త్యాన్ని వర్ణిస్తూ శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ "గాంధీజీ మహర్షి" అందువలనే గాంధీజీమీద గ్రంథము వ్రాయటం అంతసులువు గాదు. శ్రీ సుబ్బారాయుడు సులువైన పదాలతో సూటి అయిన భావాలను వెల్లడించి తమ హృదయ సంస్కారాన్ని వెల్లడించారు. ఆధునిక కవిత్వంలో అరుదు అయిన సంయమం పరికవిత్వంలో ప్రతిచోటా కనిపిస్తుంది అన్నారు.

తరువాత కృతిని స్వీకరిస్తూ శ్రీ సంజీవరెడ్డి యీ విధంగా అన్నారు. "గాంధీజీ మనకూ, మన దేశానికే గాదు, ప్రపంచానికి అతి ముఖ్యమైన వ్యక్తి. నేటికి ముప్పై సంవత్సరాల వాడు యిక్కడ గాంధీజీ వేలంవేసిన వెండిపెట్టె, శాలువాకొనే భాగ్యం లభించిన ఆరోజు నాజీవితంలో మరువలేనిమహాదినం. గాంధీజీ శాంతమూర్తి కాని, ఆయనకు మట్టిలోనుంచి మనుష్యులను తయారుచేసేమహాశక్తివుంది. వారు 1942 ఆగస్టు 9వ తేదిని బొంబాయిలోచేసిన ఉపన్యాసం ఉద్వేగపూరితం అయినది. అది యువకుల వేడిరక్తాన్ని ఉప్పొంగచేసింది. శాంతియుత సమరంద్వారా స్వాతంత్ర్యాన్ని సాధించిన గాంధీచరిత్రను శ్రీ సుబ్బారాయుడు చక్కని పద్యాలలో రచించారు ఈ కృతిని యీదినం నేను మీ అందరిముందు స్వీకరించటానికి నాకు యెంతో ఆనందంగా ఉంది.

తరువాత అనంతపురం జిల్లా పరిస్థితులనుగురించి వివరిస్తూ ముఖ్యమంత్రి "అనంతపురం చెర్వులో ఉన్న నీరు వంటలకు పెట్టుకోవచ్చు పేరూరు ప్రాజెక్టు పూర్తిఅయింది. అక్కడనుంచిఎప్పుడు అవసరం అయితే అప్పుడే మనకుకావలసినంత నీటిని చెరువులకు మళ్లించుకోవచ్చు మనం నిర్మిస్తున్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడికాలువ ప్రపంచం కాలువలలోకెల్లా పెద్దది. దాని వలన 21 లక్షల ఎకరాలు సాగు అవుతుంది"అని చెప్పారు. రాత్రిసాంస్కృతిక ప్రదర్శనలు యేర్పాటు చేయబడినవి. (ప్రె వి)

పెనుగొండలోహరిజనదినోత్సవం

పెనుగొండ, అక్టోబర్ 6

సెప్టెంబరు 30వ తారీఖున తణుకు తాలూకా పెనుగొండలో - హరిజన దినోత్సవం అతి వైభవంగా జరుపబడింది స్థానికహరిజన బాలురవోస్టలు మేనేజరు శ్రీ కృపాలినీ యీ కార్యక్రమాన్ని యేర్పాటు చేశారు. శ్రీ ఎన్. టి. ప్రసాదరావు (జిల్లా వెల్ఫేర్ ఆఫీసరు) యీ కార్యక్రమాలు సక్రమంగా నడిపించారు. నాటి ఉదయం 8గంటలకు హరిజనులు బ్యాండు మేళములతో ఉరేగుచూ, కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయములో ప్రవేశించి అమ్మవారిని దర్శించి, భక్తి పురస్సరంగా పూజలు చేసుకొన్నారు. 9 గం॥ నుండి 12 గం॥ వరకు హరిజన బాలబాలికలకు ఆటల పోటీలు నిర్వహించబడినవి. 12గంటలకు శ్రీకృపాలినీచే యేర్పాటు చేయబడిన సమష్టి విందులో పెద్దలు పురప్రముఖులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం 2 గంటలకు సభ జరిగినది. శ్రీ గోవిందరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ పద్మారావు ప్రారంభించారు శ్రీ జ్ఞానానందకవి హుస్సేన్ సాహెబ్‌గార్లుపన్యసించారు. రాత్రి 8 గంటలకు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షతను బహిరంగసభజరిగింది, శ్రీ మోకామీరయ్య (శాకివాడ) ప్రారంభించారు. శ్రీ కండవల్లి కోటయ్య, కృపాలినీ ఉపన్యసించారు. ఆటలలో గెల్చిన బాల బాలికలకు జిల్లా వెల్ఫేర్ ఆఫీసరు బహుమతులు పంచిపెట్టారు. రాత్రి 10 గంటలకు సభ ముగిసింది .....

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4890

హైద్రాబాదు, అక్టోబరు 6

బంగారం		107-4-0
ఆర్నోక్ ఛీపులు		107-8-0
పవరణ		71-0-0
వెండి	100 కి	186-8-0
చిల్లర	తు.18	1-14-0

రెండో పేకమీషన్

చెప్పుకోదగ్గ సహాయం లభిస్తుందని తాననుకోవడం లేదని శ్రీగురుస్వామి వివరణ

నెల్లూరు, అక్టో 6

అఖిలభారత రైల్వే పనివారి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. గురుస్వామి నేడిక్కడ ఆంధ్ర సర్కిల్ తపాలా పనివారినాల్గవ వార్షిక మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ రెండో పేకమీషన్ చెప్పుకోదగ్గ సహాయం చేస్తుందని తాననుకోవడం లేదన్నారు.

కరువు భత్యం, పెన్షన్లు మున్నగు వాటి విషయమై తొలి పే కమీషన్ సిఫార్సులు చాలవరకూ యిప్పటికీ అమలుజరపబడలేదని ఆయనన్నారు. పెన్షన్లు, గ్యాట్యుయిటిని లెక్కకట్టడానికిగాను కరువు భత్యాన్ని వేతనే బేసిక్ వేతనంతో కలపాలనీ, కొత్త వేతనపు స్కేల్సును అమలుజరపడంలో సర్వీసుకు పూర్తి పరిగణనను చూపాలనీ ఆయనన్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతోకలసి సమరాన్ని సాగించాలని విజ్ఞప్తిచేస్తూ, ప్రభుత్వానికీ ఉద్యోగులకూ మధ్య వివాదాల పరిష్కారానికి బిటన్‌లోవలె శాశ్వత రాయబార కౌన్సిళ్ళను ఏర్పాటు చేయాలని శ్రీ గురుస్వామి అన్నారు.

మద్రాసు సర్కిల్ పోస్టుమన్‌ల సంఘాధ్యక్షుడు శ్రీ టి ఎస్. రామానుజం తన అధ్యక్షోపన్యాసంలో పనివారికి కల్పించబడిన సౌకర్యాల్ని, పరిగణనకు తీసుకోవాలని రెండో పే కమీషన్‌ను కోరడం పరికారదన్నారు. ఆ సౌకర్యాలు సంతృప్తికరంగా లేవన్నారు.

సుమారు 18 లక్షలవరకూగల కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రతినిధికి పార్లమెంటులో ప్రాతినిధ్యం యివ్వాలని ఆయనన్నారు. కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘంతో సంప్రతించి పార్లమెంటుకు ముగ్గురు ప్రతినిధుల్ని నామినేట్ చేయాలన్నారు. పెన్షన్ అధమం ప్రారంభ బేసిక్ వేతనం అంతయినా ఉండాలన్నారు.

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి ఎం. పి. ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. సర్కిల్ కార్యదర్శి శ్రీ రామమూర్తి సందేశాలు చదివారు. (యు. పి. ఐ.)

...—

గాంధీ జయంతులు

హైదరాబాద్, అక్టో 6

ఆంధ్ర విద్యాలయము (చిక్కడపల్లి) ఉపాధ్యాయసంఘ పక్షమున ప్రధానోపాధ్యాయులు శ్రీ టి.కన్నారెడ్డి అధ్యక్షతన గాంధీజయంతి జరుపబడినది. శ్రీ చుండిజగన్నాథం "గాంధీజము-భవిష్యత్తు" అను విషయముపై ఉపన్యసించారు. తర్వాత సంఘ కార్యదర్శి శ్రీ సి మాణిక్యరెడ్డి ధన్యవాదములతో సమావేశము సమాప్తమైనది.

విద్యానగర బాలానంద సంఘపు ఆధ్వర్యాన గాంధీజీ జనదినోత్సవం జరుపబడింది. శ్రీ మసర్ల సూర్యప్రకాశం పతాకోత్సవం జరిపారు. శ్రీ ప్రసాదరావు ప్రకాశం గాంధీ ఉద్దేశ్యాలను, సంఘటనల గూర్చి వివరించారు ఏనాడైతే మానవహృదయంలో స్వాతంత్ర్యజ్యోతి ఆరిపోతుందో ఆనాడే గాంధీజీ మనకు దూరమౌతాడని, మనకు కనబడకపోయినా భారతీయుల హృదయంలో ప్రకాశిస్తున్నాడని అన్నారు. భజనలుజరిగాయి.

వనపర్తి శాసనసభ్యుని పదయాత్ర

శంకరెడ్డిపల్లి, అక్టో 6

వనపర్తి నియోజక వర్గ శాసనసభ్యులైన యం. పద్మనాభరెడ్డిగారి స్వస్థానమందు, గాంధీ జయంత్యుత్సవము వైభవోపేతముగా జరుపబడినది. ప్రాతఃకాలముననే ప్రభాత ఫేరీతో ప్రారంభమై, 7-30 గం॥ కు శ్రీ గాలిరెడ్డిగారిచే జాతీయ పతాకము ఎగురవేయబడి వందనసమర్పణ జరుపబడినది. తదుపరి ఆయన ప్రజలనుద్దేశించి గాంధీమహాత్ముల్లగారి జీవిత విశేషముల నివరించుతూ వారి ఆదేశములవల్లనే కాంగ్రెస్ సంస్థకు నేటికిని గట్టిపునాదులున్నవనియు, దేశములో ప్రజల హక్కులను పోషించుటయందు, కాంగ్రెస్ సంస్థకు ఏదియూ పోటీ నిలువలేదనియూ తెలిపిరి. ఈ కార్యక్రమమునందు, వనపర్తి టి. సి. సి. అధ్యక్షులు, డి. సి. సి. కార్యవర్గ సభ్యుడు, రామచంద్రారెడ్డిగారు, మరియు ప్రముఖ న్యాయవాది ముత్యాలురెడ్డిగారున్నూ తదితర, కార్యకర్తలు పాల్గొని వెంటనే, కార్యక్రమము ప్రకారము పదయాత్రకై బయలుదేరిరి.

నవసమాజనిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర

కరీంనగర్ సన్మానసభలో శ్రీ కాళోజీ ప్రసంగం

కరీంనగర్, అక్టో 6

కరీంనగర్ జిల్లాప్రభుత్వోపాధ్యాయ సంఘం తరపున శ్రీ కాళోజీ నారాయణరావు(ఎం-ఎల్-సి) గౌరవార్థము ప్రభుత్వోపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ వి. పి రాఘవాచార్యులు అధ్యక్షతన గత నెల ఆఖరు వారంలో ఉపాధ్యాయులసభ జరిగింది.

నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులపాత్రను గురించి శ్రీ కాళోజీ ప్రసంగిస్తూ నేటి ఉపాధ్యాయులుభావి భారత పౌరులను నిర్మించువారనీ బాలుర హృదయాల్లో చిన్న నాటి నుండి నిష్కల్మష భావమును కలిగించి వారు లేత వయస్సునందు తప్పుడు ప్రమాణములను ఏర్పరచుకొనకుండ చూడవలసిన బాధ్యత వారిపై కలదనీ ఉద్బోధించారు.

తరువాత జిల్లాశాఖ ఎన్నికలు జరిగి క్రిందివారు ఎన్నికయినారు.

డి. రాజన్న (అధ్యక్షులు), రాధాకిషన్ (ఉపాధ్యక్షులు), వి. కృష్ణమాచార్య (కార్యదర్శి), భాలకిషన్ రావు (సహాయ కార్యదర్శి), గిరిధర్ సింగ్ (వ్యవస్థాపక కార్యదర్శి), వంజీవరావు (కోశాధికారి)

ప్రమోషన్లను గురించి ప్రభుత్వముచే ఇటీవల ఇవ్వబడిన ఆర్డర్లు సంతృప్తికరంగా లేని కారణమున దానిలో రావలసిన మార్పులను మాంచించి తీర్మానములు ఆమోదింపబడ్డాయి.